ఉచితంగా పుస్తకాలు కావాలా?

ఒక మేహోన్నతుని జీవిత చరిత్రను తెలిపే అందమైన ఉచిత పుస్తకం మీరు కావాలనుకుంటే మాకు వ్రాయండి పోస్టు ఖర్చులుకూడ మేమే భరించి ఆ అందమైన పుస్తకాన్ని మీకు ఉచితంగా పంపుతాము ఫార్ కార్నర్స్ పోస్టుబాక్స్ 315 విజయవాడ-2. FAR CORNERS

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ/47

విశాలాంధ్ర

704691

కంచి ధర్మవరం బెనారస్ బెంగుళూరు పట్టుచీరలకు

లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ-2

పంపుటి 25 సంచిక 150 | విజయవాడ 15—9—75 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

ఇదీలోకం

నాకు ప్రతినెలా అడ్వాన్సుగా యిచ్చే జీతాన్ని యింకాస్త అడ్వాన్సుగా యిప్పించాలని మనవి సార్.

ప్రాథమిక హక్కుల జాబితానుండి ఆస్తి హక్కును తొలగించాలి

మహారాష్ట్ర న్యాయవాదుల మహాసభ తీర్మానం: పేదలకు న్యాయ సహాయానికై కమిటీ ఏర్పాటుకు నిర్ణయం

బొంబాయి, సెప్టెంబరు 14

ప్రాథమిక హక్కులకు సవరణ తెచ్చి రాజ్యాంగంలోని మూడవ భాగంనుండి ఆస్తి హక్కును తొలగించాలని మహారాష్ట్ర న్యాయవాదుల మహాసభ ఎకగ్రీవంగా తీర్మానించింది పార్లమెంటు చేసే శాసనాలకు అనుగుణంగానే ఆస్తి హక్కు అనేది వుండాలని తీర్మానంలో పేర్కొన్నారు

పనిని సంపాదించుకునేందుకు, తగినజీవన భృతినిసంపాదించుకునేందుకుగల హక్కును ప్రాథమిక హక్కుగా చేయాలనితీర్మానంలో పేర్కొన్నారు. ఆస్తి హక్కు తొలగించటానికి సంబంధించిన చట్టాలను రాజ్యాంగంలోని 14 వ అధికరణ పరిశీలన క్రిందకు రాకుండా చేయాలని పేర్కొన్నది

న్యాయసాధన విచారణాధికారంనుండి ఆదేశిక సూత్రాలను మినహాయించాలని, యీ విషయంలో రాజ్యాంగానికి తగిన సవరణలు చేయాలని తీర్మానం కోరింది.

న్యాయ సహాయం

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన నూతన ఆర్థిక కార్యక్రమం ఫలితాలు గ్రామీణ పేద ప్రజలకు లభించే విధంగా చూచే నిమిత్తం వారికి న్యాయ సహాయాన్ని అందజేయటానికి జాతీయ కమిటీకి సంబంధించిన రాష్ట్ర కమిటీ ఏర్పాటుకు గాను శాశ్వతిక కమిటీని నియమించింది.

కమిటీలో బొంబాయి హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ యస్. యల్. అధ్యక్షుడు, బొంబాయి బార్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ డి. డి. చౌదరి, మహారాష్ట్ర అడ్వొకేట్ జనరల్ శ్రీ రామ్‌రావ్ అధిక్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ పరంజపే, ప్రముఖ న్యాయవాదులు శ్రీయుతులు కె కె కింఖాలీ, ప్రభాకర హెగ్డేలు వున్నారు.

న్యాయ సహాయాన్ని అందించటానికి జిల్లా, రాష్ట్రస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసే బాధ్యతను ఈ కమిటీకి అప్పగించారు

ఆర్థిక కార్యక్రమం

ఆదేశిక సూత్రాల అమలులో 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రధానమైనదన్నారు అని వర్ణిస్తూ మరో తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది రాజకీయ ప్రజాస్వామ్యానికి సామాజిక ఆర్థిక స్వభావాన్ని కలిగించే నిమిత్తం ఆర్థిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని, అరికార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలంటే రాజ్యాంగానికి సవరణలు అవసరమని తీర్మానం పేర్కొన్నది.

అర్హులైనవారికి, యితర చోట్ల న్యాయ సహాయం పొందలేనివెనుబంటువారికి న్యాయ సహాయాన్ని అందచేయటానికి సర్వీసు సర్వీసు పొజిషన్ ఏర్పాటు చేయాలని మరో తీర్మానంలో కోరింది.

ప్రభుత్వ విధానానికిసంబంధించిన రాజ్యాంగంలో పొందుపరచకపోయిన ఆదేశిక సూత్రాలు దేశ ప్రజల ఆశయాలు లక్ష్యాలతో కూడి వున్నాయని, అందుచేత అవి రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకంటే అత్యంత ఉన్నతమైన, మరింత మౌలికమైన స్వభావం కలవని రాజ్యాంగానికి సవరణలకు పంపించిన తీర్మానంలో పేర్కొన్నారు.

మహాసభకు మొత్తం 1500 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఆహార పదార్థాలలో మెటాలిక్ ఎల్లో కల్తీ

ఆరోగ్యానికి భంగకరం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

మెటాలిక్ ఎల్లోఅనుమతింపబడని రంగు. జంతువుల వృషణాలకు నష్టం కలగచేసినట్లు పరిశోధనలలో వెల్లడైందని, ఈ రంగును ఆహార పదార్థాలలో ఎక్కువగా కల్తీ చేస్తున్నారని లక్నోలోని భారతటాక్సికలాజికల్ పరిశోధన కేంద్రం తెలియజేసింది.

ఆరోహార్ దాల్, తదితర వస్తువులకు చెందిన 940 నమూనాలను పై కేంద్రం పరీక్షించగా వాటిలో అన్ని నమూనాలలోను అనుమతింపబడిన రంగులు కలిపినట్లు బయటపడింది. 97 శాతం నమూనాలలో ఆరోహార్ దాల్‌కు ఎసుపురంగు వచ్చేట్లు చెయ్యడానికి మెటాలిక్ ఎల్లో వినియోగించారు.

వృషణాలకు ప్రమాదం తెచ్చిపెట్టే మెటాలిక్ ఎల్లోఎసుపుకు, ఇంగువకు, నిమిలేపుగాకు రంగు వెయ్యడానికి ప్రధానంగా ఉపయోగిస్తారు.

అనుమతించబడని రంగులు ఆహార పదార్థాలలో కల్తీచేసినందువల్ల, ప్రజల ఆరోగ్యానికి అది యెంతో హాని కలగచేస్తుందని ఐ. టి. ఆర్. సి హెచ్చరించింది.

ఉత్తర ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుండి సేకరించిన 12,675 రంగు చేసిన ఆహార పదార్థాల నమూనాలలో, 8 820 నమూనాలకు నిషేధింపబడిన రంగులు వినియోగించబడ్డాయి.

వాటిలో మూడింట ఒక వంతు నమూనాలు పైమెటాలిక్ ఎల్లో కలుపబడినవే.

గ్రామాలకు సహకార ఉద్యమ విస్తరణ

విద్యార్థులు కృషిచేయాలని రాష్ట్రపతి సలహా

నాగపూర్, సెప్టెంబరు 14

సహకార ఉద్యమాన్ని గ్రామాలకుతీసుకెళ్ళవలసిందిగా రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడు విద్యార్థులకు సలహా యిచ్చారు

స్థానిక జి యస్ కళాశాల "మూడు దశాబ్దాల పురోగతి" ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ, విద్యార్థులు నిర్దిష్టంగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసుకొని సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొనటం ద్వారా ఆయా గ్రామాలకు నిత్యజీవితావసర వస్తువులను సరఫరాచేయాలని అన్నారు గ్రామీణ ప్రాంతాల ప్రజలను విద్యావంతులను చైతన్యవంతులను చేసేందుకు విద్యార్థులు కృషిచేయాలని కోరారు

అనేక వస్తువులను మరల ఉత్పత్తి చేయగలుగుతున్నప్పటికీ, వాటిని సమానంగా పంపిణీ చేయటంలోనే అనేక చిక్కులు ఎదుర్కొంటున్నామని అన్నారు

కళాశాలను నిర్వహిస్తున్న క్షమండల్ అధ్యక్షులు, సర్వోదయ నాయకులు శ్రీ శ్రీమన్ నారాయణ్ సమావేశానికి అధ్యక్షత వహించారు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్ బి చవాన్, విద్యాశాఖమంత్రి శ్రీ ప్రభారావు స్పీకర్ శ్రీ యస్ యస్ బాంబిలు ఉత్సవాలకు హాజరైనవారిలో వున్నారు.

సమీప గ్రామాన్ని ఎంపికచేసుకొని, ఆ గ్రామ ప్రజలతో కలసి విద్యార్థులు పని చేస్తున్నందుకు అయన హర్షం వెల్లడించారు

పేద ప్రజలకు ఇళ్లు నిర్మించటానికి విద్యార్థులు ముందుకు వచ్చినట్లయితే అందుకు అవసరమగు సాధన సామగ్రి అంతా సరఫరా చేస్తామని అంతకుముందు ప్రసంగించిన ముఖ్యమంత్రి శ్రీ చవాన్ రాష్ట్రపతి అభినందించారు

విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లయితే దేశ స్వరూపమే మారిపోతుందని అన్నారు.

భోజనా భాషను ప్రస్తావిస్తూ ప్రాంతీయ భాషలు దేశానికి సంపదవంటివని అన్నారు దేశ నిర్మాణానికి జాతీయ భాషను, ప్రాంతీయ భాషలను వినియోగించాలని అన్నారు

ప్రస్తుతం విద్యార్థులకు అనేక అవకాశాలు వున్నాయని, వ్యక్తిత్వాన్ని క్రమశిక్షణను పెంపొందించుకొనేందుకు వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు సాంప్రదాయకంగా మనకవున్న విలువలనుపమరించి, పాశ్చాత్యదేశాల అలవాట్లను అనుకరించడంలో అర్థంలేదని రాష్ట్రపతి అన్నారు.

విద్యార్థులు క్రీడలను నిర్లక్ష్యం చేయరాదన్నారు

దేశ వ్యవహారాలను నిర్వహించటానికి నాయకత్వాన్ని సృష్టించే దృక్పథంతో విద్యార్థుల వ్యక్తిత్వాన్ని మలచేందుకు, వారిలో క్రమశిక్షణను పెంపొందించేందుకు విద్యాసంస్థలు కృషిచేయాలని అయన అన్నారు.

దేశ పురోగతికి పాటుపడే నిమిత్తం ప్రజలలో పూర్తి ఐక్యత అవసరమని అన్నారు భాషా సంబంధమైన వివాదాలతో ప్రజలు పాల్గొనరాదని అన్నారు

రాష్ట్రపతి ఢిల్లీ పయనం

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ సతీసమేతంగా నేడిక్కడి నుండి భారత వైమానిక దళం విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

కనీస వేతన చట్టం అమలుకు రాష్ట్రస్థాయి సలహా మండలి

కార్మిక మంత్రి శ్రీ అంజయ్య అధ్యక్షతన ఏర్పాటు

హైదరాబాదు, సెప్టెంబరు 13

తలనచిత్రపరిశ్రమ, షాపులు, హోటళ్లలో షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు చట్టాన్ని కనీస వేతనాల చట్టాన్ని సక్రమంగానూ, సమర్థవంతంగానూ అమలుపరచేటట్టుచేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రస్థాయి సలహామండలిని నియమించింది.

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య సలహామండలి చైర్మన్‌గానూ, లేబర్ కమిషనర్ సభ్యులుగానూ, జాయింట్ లేబర్ కమీషనర్ కన్వీనర్ - కార్యదర్శిగానూ వుంటారు ఈ సలహామండలి పదవీ కాలం మూడు సంవత్సరాలు

ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు చట్టానికి చేయవలసిన సవరణలు, ఈ చట్టంక్రింద చేయాల్సిన మినహాయింపులు, ఈ చట్టాన్ని విస్తరింప జేయటంపై తగిన సూచనలు చేసి కనీస వేతనాలచట్టాన్ని షాపులు, సినిమాలు, హోటళ్ళు, తలనచిత్ర పరిశ్రమలో సక్రమంగానూ, సమర్థవంతంగానుఅమలుపరచటంలో సహాయపడుతుంది

ఈ మండలిలో కాసనసభ్యులు శ్రీయుతులు యం నాగిరెడ్డి, సి. హెచ్ సత్యనారాయణరావు, నాళం కృష్ణారావు యస్. రామచంద్రారెడ్డి అనధికార సభ్యులు.

వివిధ సంస్థలలోని యజమానులకు. ఉద్యోగులకు కూడా యిందులో ప్రాతినిధ్యం కల్పించబడుతుంది.

ఆస్పత్రి లెట్రిన్ టాంకులో పడి బాలుని దుర్మరణం

గుంటూరు, సెప్టెంబరు 14

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో లెట్రిన్ టాంకులో పడి విన్న ఒక బాలుడు చనిపోయాడు

మెడికల్-సర్జికల్ వార్డుల మధ్య వుండే యీ టాంకుపైమూత లేనందున ఆ ప్రాంతంలో ఆడుకుంటూ బాలుడు అందులో పడిపోయాడు. ఈ విషయాన్ని ఎవరూ గమనించలేదు అయితే యీరోజు ఉదయం మృతదేహం టాంకుపైకి తేలింది

చనిపోయిన బాలుడు ఆస్పత్రిలో కోటీగా పనిచేస్తున్న నాగేంద్రమ్మ అనే ఆవిడ కుమారుడు.

ద్రవ్య సంస్కరణలపై ఐ.రా.స.లో చర్చ

ఐక్యరాజ్య సమితి, సెప్టెంబరు 14

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలైన వాణిజ్యం, సహాయం, ద్రవ్య సంస్కరణలపై మధ్యాహ్న, సాయంత్రం దేశాలు విన్న అంశాలపై చర్చలు జరిపారు.

అర్థరాత్రి వరకు జారు ఎజెండాలో అంగీకారానికి రాలేకపోయారు అని సమస్యలపై అమెరికా తీసుకున్న మొండి వైఖరి చర్చల వైఫల్యానికి కారణమని పర్యవేక్షణ దేశాలు తెలియచేస్తున్నాయి.

నూతన అంతర్జాతీయ ద్రవ్యవ్యవస్థలో భాగంగా స్పెషల్ డ్రాయింగ్ రైట్, అభివృద్ధి సహాయంపై అనుసంధానం ఏర్పాటుపై ముసాయిదాకు యూరప్ కామన్ మార్కెట్ దేశాలు, కెనడా, స్కాండినేవియా దేశాలు ఆమోదం తెలిపినప్పటికి అమెరికా, జపాన్‌లు వ్యతిరేకిస్తున్నాయని వర్తమాన దేశాల ఆర్థిక నిపుణులు అంటున్నారు.

అంగీకారం కుదరనందువల్ల ఈరోజు కూడ చర్చలు కొనసాగించాలని ఆ యా దేశాల ప్రతినిధులు నిర్ణయించుకున్నారు. ప్రస్తుత జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం సోమవారంతో ముగుస్తుంది.

వడ్డీ వ్యాపారుల నుండి గ్రామీణ పేదలకు విముక్తి

పలు రాష్ట్ర ప్రభుత్వాలచే చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

వడ్డీ వ్యాపారుల నుండి హస్తాల నుండి గ్రామీణ పేదలకు విముక్తి కలిగి చేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవటం ప్రారంభించాయి.

ప్రధాన మంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు తీసుకోబడుతున్నాయి

అనేక రాష్ట్రాలు ఇప్పటికే చర్యలు తీసుకోవటంగాని, సాంప్రదాయకంగా రుణ భారం మోసే చిన్న వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులకు సహాయం కల్పించేందుకు, వారి రుణాలపై మారటోరియం ప్రకటించేందుకు చర్యలనురూపొందించటంగాని జరుగుతూన్నట్లు యు.ఎన్.ఐ. సర్వేలో తేలింది.

శాసనలకుగాని, ఆర్డినెన్సులనుగాని జారీ చేసిన రాష్ట్రాలలో అస్సాం, హర్యానా, కర్నాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర పంజాబు, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్‌లు వున్నాయి.

రుణాలపై ఒకటి, రెండు సంవత్సరాలు మారటోరియం ప్రకటించటం శాశ్వత విముక్తి కలిగించదని రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుసు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ జారీచేసిన ఆదేశాల మేరకు రుణాలను రద్దుచేసేందుకు కూడా చర్యలు తీసుకోబడతాయి.

ఇది ఇలావుండగా, గ్రామీణ ప్రాంతాల రుణ అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వ రుణ యంత్రాంగాన్ని పటిష్టపరచంచేసేందుకు చర్యలు తీసుకోబడినున్నవి. సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతున్నది.

ఒరిస్సాలో వాణిజ్య బ్యాంకులు సహకార సంఘాలద్వారా గ్రామీణ రుణాలను అధికం చేసేందుకు మేము ప్రయత్నిస్తున్నాము అని ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథి చెప్పారు.

రాష్ట్రంలో 90 మంచాయితీ స్థాయి సహకార సంఘాలు మొత్తం గ్రామీణ ప్రాంతాలలో పని చేస్తున్నందున గ్రామీణ బ్యాంకులను ఏర్పరచటంలో ముందుగా చర్యలు తీసుకోవటాన్ని మేము పరిశీలిస్తున్నామని అస్సాం ముఖ్యమంత్రి యన్. సి. నీలా చెప్పారు.

పశ్చిమకాలిక రుణాలలో మూడవవంతును సహకార బ్యాంకులు గ్రామీణ ప్రజలకు ఇవ్వాలని రాజస్థాన్ ప్రభుత్వం ఒక నిబంధను ప్రవేశపెట్టింది.

ఈ సంవత్సరం సహకార సంఘం ద్వారా ఇచ్చే రుణాలను రెట్టింపు చేయాలని కర్నాటక ప్రభుత్వం నిర్ణయించింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం సహకార రుణ వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించింది. జిల్లాలో వ్యవసాయదారుల సేవాసంఘాలను నెలకొల్పుతున్నది. కేరళలో ఈ సంవత్సరం అదనంగా 200 వ్యవసాయదారుల సహకార సంఘాలను నెలకొల్పనున్నారు.

గ్రామీణ ప్రజలకు సరళమైన పద్ధతులలో రుణాలను అంద జేసేందుకు ఇతరరాష్ట్రాలు కూడా కార్యక్రమాలను రూపొందిస్తున్నాయి.

పోర్చుగల్‌లో ప్రభుత్వ ఏర్పాటుపై అంగీకారం

నూతన ప్రధాని ఎజివిడో వెల్లడి

లిస్బన్, సెప్టెంబరు 14

దేశంలోని మూడు ప్రధాన రాజకీయ పార్టీలు కమ్యూనిస్టులు, సోషలిస్టులు, పాపులర్ డెమోక్రాట్‌లతో అంగీకారానికి వచ్చామని, ప్రభుత్వ రాజకీయ కార్యక్రమాన్ని రూపొందించామని పోర్చుగల్ ప్రధానిగా నియమింపబడ్డ అడ్మిరల్ జోస్ పిన్టోరోడ్రి ఎజివిడో నిన్న రాత్రి ప్రకటించారు.

వచ్చేవారం ప్రారంభంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.

"ఆ ప్రభుత్వం మిశ్రమప్రభుత్వంకాదు. ఐక్యత కార్యాచరణ ప్రభుత్వంగా వుంటుంది" అని అజెలెజ్ అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలలోరాజకీయ వివక్షతకు స్వస్తి చెప్పటం జరుగుతుంది. స్థానిక సంస్థలు స్థానిక రాజకీయ అభిప్రాయాలను ప్రతిబింబించాలి ఎన్నికల్లో తిన్నట్వానికి హామీ యివ్వబడుతుంది. రాజ్యాంగ సభ భవనికి అంతరాయం కలిగించటం జరిగిందో అని వివరించారు

టిమోర్‌పై పోర్చుగల్ ప్రతినిధి చర్చలు

పోర్చుగల్ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ ఆంటోనియో అల్వీడా సాంటోసీ ఇండోనీషియా అధికారులతో టిమోర్ సంక్షోభంపై చర్చించి నిన్న రాత్రి యిక్కడికి తిరిగి వచ్చారు.

జకార్తా నుండి అయన బయలుదేరే ముందు ఇండోనీషియా విదేశాంగ మంత్రి అదాంమాలికి ఒక ప్రకటన చేస్తూ టిమోర్‌లో ప్రస్తుత పరిస్థితి కొనసాగటానికి అనుమతివ్వబోమని ప్రకటించారు

అక్కడి ఏర్పడిన పరిస్థితి ఇండోనీషియా టిమోర్ కు ప్రమాదం తెచ్చిపెట్టేదిగా వున్నదని అందువల్ల దానిని తాము సహించబోమని అయనన్నారు

పోర్చుగీస్ టిమోర్‌లో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పాటును తాము సహించమని అయనన్నారు.

ప్రస్తుతం టిమోర్‌లో వామపక్ష సంఘటన అయిన ఫ్రెటెరిన్ రాజధాని దిలీ ఇతర ప్రాంతాలనుతమ అధీనంలో వుంచుకున్నది

వార్ధా, సెప్టెంబరు 12

భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబాభావేకు పూర్తి స్వస్థత చేకూరింది.

మెంథాల్ ధర టన్నుకు రు. 500 తగ్గింపు

భారత ఎరువుల కార్పొరేషన్‌చే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

భారత ఎరువుల కార్పొరేషన్ మెంథాల్ ధరను 12 5 శాతం అనగా టన్నుకు రు.500 తగ్గించింది కార్పొరేషన్ ఉత్పత్తిచేసే అత్యంత ప్రధానమైన వస్తువులలో మెంథాల్ ఒకటి ప్లాస్టిక్‌లు, ప్రధానమైన మందులు సింథటిక్ ఫైబర్ తదితరాలను ఉత్పత్తి చేయటానికి అవసరమగు ముఖ్యమైన వస్తువులలో మెంథాల్ ఒకటి.

ఈ తగ్గింపు ధర సెప్టెంబరు 13 నుండి అమలులోకి వస్తుంది.

దేశంలో మెంథాల్‌ను ఉత్పత్తిచేసేది భారత ఎరువుల కార్పొరేషన్ ఒక్కటే. సంవత్సరానికి 30 వేల టన్నుల మెంథాల్‌ను ఈ సంస్థ ఉత్పత్తి చేస్తున్నది భారత ఎరువుల కార్పొరేషన్ ట్రాంబే యూనిట్‌లో తయారయ్యే ఈ మెంథాల్ దేశావసరాలకు సరిపోతుంది

కమాండ్ ఏరియా ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక సంస్థ : ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 14

మేజర్ ఇరిగేషన్ ఎత్తకాలక్రిందగల కమాండ్ ఏరియా ప్రాజెక్టుల నిర్వహణకు ఒక సంస్థను ఏర్పరుస్తూ శాసనం తీసుకరావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నెడిక్కడి చెప్పారు

వ్యవసాయాభివృద్ధికొరకు పని చేసే వివిధ ఏజెన్సీలు ఈ సంస్థ క్రిందకు తీసుకరాబడతాయి

ఆంధ్రప్రదేశ్ అసిస్టెంట్ వ్యవసాయాధికారుల అసోసియేషన్ ద్వితీయ మహాసభలో ప్రసంగిస్తూ అయన పై విధంగా అన్నారు.

రాష్ట్రంలో లభ్యమైన నీటి వనరులనుండి సాధ్యమైనంత ఎక్కువ పరిమాణాన్ని పొందే విధంగా నీటిని వినియోగించుకొనవలసిన అవసరతను అయన వివరించారు.

గజిటెడ్ ఉద్యోగుల స్థాయిని తమకు ఇవ్వవలసిందిగా అసిస్టెంట్ వ్యవసాయాధికారుల డిమాండ్‌ను ఆమోదించాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్రొత్తగా రిక్రూట్‌మెంట్, ప్రమోషన్ అవకాశాలను కల్పిస్తూ అన్ని ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

కేంద్రోద్యోగులతో సమానంగా కరువు భత్యాన్ని ఇవ్వవలసిందిగా ఉద్యోగులు చేస్తున్న డిమాండ్‌ను ప్రస్తావిస్తూ, ఓర్మిని ప్రదర్శించవలసిందిగా అయన విజ్ఞప్తి చేశారు.

నీటి వినియోగం ప్రత్యేకంగా డెల్టా ప్రాంతాలలో క్రమంగా జరగటంలేదు ప్రాజెక్టులలోని 50 శాతం నీరు దుబారాచేయబడుతోంది. ఇరిగేషన్ ప్రాజెక్టులు పెద్ద ఖర్చుతో జరుగుతున్నవి అందువల్ల నీటిని సద్వినియోగపరచుకోవటాన్ని అలవరచుకోవాలి వ్యవసాయశాఖ పనితీరు, పైన రిలో పూర్తి మార్పు రావాలి అని అయన అన్నారు.

వ్యవసాయాధికారులు పని చేసేప్రాంతాలలోని ప్రజల విశ్వాసాన్ని పొందితే, ప్రమోషన్‌ల వంటి ఉద్యోగుల సమస్యలు వాటంతట అవే పరిష్కారమవుతాయన్నారు

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ దొక్కారావు ప్రసంగిస్తూ అన్ని గ్రామాలకు వ్యవసాయ విస్తరణ సర్వీసులు అభ్యమయ్యేలా విస్తరణ జరగాలన్న అధికారుల సూచనను ఆమోదిస్తూ ఇందుకయే మొత్తం భారాన్ని ప్రభుత్వం మాత్రమే భరించలేదని అన్నారు.

అందువల్ల నూతన వ్యవసాయ సంప్రదింపుల సర్వీసు, ఇతర సహకార సర్వీసింగ్ కేంద్రాలలోనూ చేరవలసిందిగా అయన విజ్ఞప్తి చేశారు.

కరువుభత్యం సమస్య

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో సంప్రదించకుండానే తన ఉద్యోగులకు కరువు భత్యం పెంచటంవల్ల ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ విషయాన్ని ప్రధాని శ్రీమతి గాంధీకి తీసుకరావలసివుందని చెప్పారు.

వేతనాలను పెంచాలని ఉద్యోగుల సంఘం ప్రతిపాదన చేసిన విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ అయన పై విధంగా అన్నారు కేంద్ర ఉద్యోగులకు కరువుభత్యం పెంచినప్పుడల్లా రాష్ట్ర ఉద్యోగులకూడా కరువుభత్యం పెంచాలని కోరుతున్నారని, దానివల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తారుమారు అవుతుందని అన్నారు.

ఆర్థిక కార్యక్రమం అమలుకు కృషి

ట్రేడ్ యూనియన్‌లకు శ్రీ చవాన్ విజ్ఞప్తి

బొంబాయి, సెప్టెంబరు 14

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన నూతన ఆర్థిక కార్యక్రమం అమలుకు దేశంలోని ట్రేడ్ యూనియన్లు అంకితంకావాలని విదేశాంగశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు విజ్ఞప్తి చేశారు.

ఐ. ఎన్. టి యు సి కి అనుబంధింపబడిన మహారాష్ట్ర స్టేట్ మథాడి ట్రాన్సుపోర్టు, జనరల్ వర్కర్స్ యూనియన్ సభలో అయన మాట్లాడుతూ ఆర్థిక కార్యక్రమం అమలుకు ట్రేడ్ యూనియన్లు కేవలం ప్రభుత్వంపైనే ఆధారపడరాదని అన్నారు కార్యక్రమం అమలులో క్రియాశీల పాత్రను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

సమాజంలోని బలహీనవర్గాల వారికి సహాయపడేందుకు ఆర్థిక కార్యక్రమం ప్రధానంగా ఉద్దేశించబడింది. వడ్డీ వ్యాపారులపై కార్మికులు ఆధారపడకుండా ట్రేడ్ యూనియన్లు వారికి సహాయపడాలని అన్నారు. గృహాలులేని కార్మికులకు గృహాలు నిర్మించి యిచ్చి తోడ్పడాలని అన్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించిన అనంతరం దేశం మొత్తంమీద క్రమశిక్షణా భావం ఏర్పడిందని అన్నారు అయితే ఇది శాశ్వతమైనదని చెప్పారు.

దేశానికి సామాన్య మానవులు వెన్నెముక వంటివారు వారు అత్యవసర పరిస్థితి ప్రకటనకు హర్షించారు ప్రస్తుత పరిస్థితులలో అత్యవసర పరిస్థితి అవశ్యకతను విదేశీయులు కూడా గుర్తించారని అన్నారు.

అత్యవసర పరిస్థితిని శాశ్వతమైన దేనని అన్నారు ఈ పరిస్థితిని ఉపయోగించుకొని పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తిని అభివృద్ధి చేయాలని అన్నారు

గత కొద్ది దశాబ్దాలలో సోషలిస్టు దేశాలు సాధించిన పురోగతిని అయన ప్రస్తావించారు.

దేశ ప్రజల సంక్షేమానికి, పురోగతికి అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయవలసి వుందని చెప్పారు.

ఆర్థిక కార్యక్రమం పేద రైతులకు సామాజిక న్యాయం చేకూర్చగలదన్న విశ్వాసాన్ని అయన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ధనిక వర్గాల మధ్యగల వ్యత్యాసాన్ని తొలగించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలలో ఒకటని అన్నారు.

సజ్జ పైరుకు భారీ నష్టం

తిరువూరు తాలూకాలో

తిరువూరు, సెప్టెంబరు 14

వర్షాలు వారంరోజులుగా ఎడతెరిపి లేకుండా పడుతున్నందున తిరువూరు తాలూకాలో చేతికొచ్చిన సజ్జపైరు భారీఎత్తున మొలకెత్తి పోవుచున్నది. ఈ సంవత్సరం హైబ్రీడు సజ్జ ఎక్కువ విస్తీర్ణంలో వేయబడింది "సజ్జ విత్తనాలకోసం" అలూకాలో రైతులు 4, 5 లక్షల రూపాయలదాకా వెచ్చించారు ఎడవులు వగైరా వేసి రైతులు పెట్టుబడులు ఎక్కువ పెట్టారు. పెట్టినపెట్టుబడులు పైతం గిట్టుబాటు అయే పరిస్థితి కనపడుటలేదు. దీనితో రైతులు గగ్గోలుపెడుతున్నారు.

సోషలిస్టు పార్టీ నాయకుల చర్చలు

కొయంబత్తూరు, సెప్టెంబర్ 14

పశ్చిమబెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్ ఢిల్లీ హర్యానా, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన కొంతమంది ప్రముఖ సోషలిస్టు పార్టీ నాయకులు సెప్టెంబర్ 11-12 తేదీలలో ఇక్కడి సమావేశమై సంప్రదింపులు జరిపారు.

పార్లమెంట్ సభ్యులు, మాజీ అధ్యక్షులు శ్రీ యస్. జి. గోరే సమావేశంలో అత్యవసర పరిస్థితిపై ఇటీవల ప్రధాన మంత్రితో జరిపిన చర్చల వివరాలను వివరించారు.

చౌకడిపోలకు 10 లక్షల టన్నుల ఆహార దాన్యాలు

ప్రభుత్వ ఆహారసంస్థచే ప్రతినెల విడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

ప్రభుత్వ పంపిణీవ్యవస్థ అవసరాలను తీర్చేందుకుగాను దేశవ్యాప్తంగావున్న 2 లక్షల చౌకడిపోలకు ప్రభుత్వ ఆహార సంస్థ ప్రతినెలా 10 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను విడుదల చేస్తుంది

ప్రభుత్వ ఆహార సంస్థ ఏర్పడి ఒక దశాబ్దం ముగిసిన సందర్భంగాఒకపత్రికలో యీ సమాచారాన్ని తెలిపారు ప్రభుత్వ పంపిణీ వ్యవస్థద్వారా 45 కోట్ల మందికి ఆహారసంస్థ సేవ చేస్తున్నది

ఆహార ధాన్యాలతోపాటు 14 రాష్ట్రాలలో ప్రభుత్వ పంపిణీ వ్యవస్థద్వారా పంచదారను అంద చేస్తుంది

ప్రస్తుత రాబీ ఖరీఫ్ సీజనలలో ఆగస్టు ఆఖరునాటికి 38 30 లక్షల టన్నులగోధుమలు సేకరించింది మొత్తం 55 లక్షల టన్నుల గోధుమలను సేకరించాలని లక్ష్యం పెట్టుకోవటం జరిగింది అలాగే ఖరీఫ్ సేకరణ లక్ష్యం 41 లక్షల టన్నులు పెట్టుకోగా ఆగస్టు ఆఖరు నాటికి 36 లక

విశాలాంధ్ర

1975 సెప్టెంబరు 15 సోమవారం

సత్వర భూమి సేకరణకు ఆర్డినెన్స్

మన దేశంలో కోట్లకొలది వ్యవసాయ కార్మికులు, ఇతర గ్రామీణ పేదప్రజలు తలదాచుకోడానికి సరైన యిళ్ళు లేకుండా, ఒకవేళ ఉన్నా, గాలి వెలుతురు లేని చుట్టు గుడిసెలలో, పాకలలో మురికి కూపాలలో జీవించుతున్నారు. ఉన్న ఆ పాకలలోనే ఎటువంటి పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు అవకాశంలేకుండా అనారోగ్య వాతావరణంలో, అత్యంత కనాకష్టంగా వుండే హేయమైన పరిస్థితుల్లో వుంటున్నారు. అగ్నిప్రమాదాలువచ్చినా అంటువ్యాధులువచ్చినా ముందుఆహుతి అయ్యేది చూరుమీద చూరుతగులుతూండే ఈ గుడిసెలు, పాకలలో నివసించేవారే.

గ్రామ సీమలలో అంటరానివారుగా చూడబడుతూ వూరికి వెలుపల తరతరాలుగా ఇటువంటి కిక్కిరిసిన మురికికూపాలలో జీవించేవారు కనీసం మానవ మాత్రులుగా జీవించడానికి వీలుగా ఆ పూరిగుడిసెలనే మరికొంచెం నివాసయోగ్యంగా వేసుకోడానికి యిళ్ళస్థలాలకోసం అలమటిస్తున్నారు.

ఇళ్ళ స్థలాలకోసం దశాబ్దాలుగా వారుపెట్టుకొన్న దరఖాస్తులు తాలూకా ఆఫీసుల్లో గుట్టలు గుట్టలుగా పడివుంటూ చెదలు పడుతున్నాయేకాని, వారికి స్థలాలుమాత్రం సేకరించి యివ్వడం జరగలేదు. ఇందుకుకారణం- గ్రామసీమలలో యిందుకనువైన ప్రైవేటు భూములు లేకకాదు. బంజర్లు, పోరంబోకులు మున్నగు ప్రభుత్వ స్థలాలుకూడా లేకకాదు. గ్రామ భూస్వాముల, పెత్తందార్ల ఆటంకాల వలననే వ్యవసాయ కార్మికుల, ఇతర పేదప్రజల యిళ్ళ స్థలాల సమస్య ఏళ్ళతరబడి నానుతూ వుంది.

బంజర్లు, పోరంబోకులు, అసలు మినహాలు మున్నగు ప్రభుత్వ స్థలాలనుకూడా పేదప్రజలకు యిళ్ళస్థలాలుగా దక్కకుండా గ్రామీణ పెత్తందారీవర్గాలు అనేక సాకులుచెపుతూ అనేక అడ్డంకులు కల్గిస్తున్న పరిస్థితుల్లో ప్రైవేటు భూములను ప్రభుత్వం సేకరించడానికి ఎన్ని ఆటంకాలు పెడతారో వేరుగా చెప్పనక్కరలేదు.

ప్రైవేటు భూములను ప్రభుత్వం సేకరించడానికి ప్రయత్నించినప్పుడల్లా ల్యాండ్ ఎక్విజిషన్ చట్టంలోని లొసుగులను అవకాశంగా తీసుకొని భూస్వాములు కోర్టులకువెళ్లి "స్టేలు" తెచ్చుకొని, ఏళ్ళుతరబడి కోర్టు లావాదేవీలద్వారా భూమి సేకరణకై ప్రభుత్వానికిగల అధికారాలనువమ్ముచేస్తూన్నారు ల్యాండ్ ఎక్విజిషన్ చట్టంలోని ఈ లొసుగులను తొలగించి చట్టాన్ని కట్టుదిట్ట మొనరించాలని చిరకాలంగా వ్యవసాయ కార్మికసంఘం కమ్యూనిస్టుపార్టీ, యితర ప్రజా సంఘాలు ఆందోళన చేస్తూ వచ్చాయి.

ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో గ్రామీణ పేద ప్రజల యిళ్ల స్థలాల మంజూరు సమస్య ఒక ముఖ్యాంశంగా నిర్దేశించడంతో యిప్పుడీ సమస్య ముందుకు వచ్చింది.

ఈ దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భూమిసేకరణ చట్టాన్ని సవరించుతూ ఆర్డినెన్సు జారీ చేయడం హర్షించదగిన విషయం.

1975 భూమి సేకరణ ఆర్డినెన్సు (సవరణ) పేరిట జారీ చేయబడిన ఈ ఆర్డినెన్సు ఈనెల 12 వ తేదీ నుండి అమలులోకి వస్తుంది. రాష్ట్రస్థాయిలో అవసరం లేకుండా జిల్లా స్థాయిలో గెజెట్ ప్రకటనలకు ఈ ఆర్డినెన్సు అవకాశం యిస్తుంది. నష్ట పరిహారం రు. 500 మించి చెల్లించవలసిన పరిస్థితుల్లో అయితే సాంవత్సరిక వాయిదాల్లో చెల్లించవచ్చు. అందువలన నిధులు తక్కువగా ఉన్నప్పనే కారణాన యిళ్ల స్థలాల సేకరణ కార్యక్రమాలను జాప్యం చేయవలసిన అవసరం ఉండదు.

అనేక దశాబ్దాలుగా మూలపడివున్న ఇళ్ళస్థలాల సేకరణ కార్యక్రమాన్ని చురుకుగా కదిలించడానికి ఈ ఆర్డినెన్సు వలన అవకాశం ఏర్పడుతూంది. చట్టంలో యింకా ఏమయినా లోపాలుంటే, ఆచరణలో ఎప్పటికప్పుడు తగు విధంగా పరిష్కరించుకొని ముందుకు సాగవచ్చు.

వ్యవసాయ కార్మికవర్గం, గ్రామీణ పేద ప్రజలు చిరకాలంగా ఎదురుచూస్తున్న యిటువంటి చట్టం సవరణ సాధించుకోవడం ఒక యెత్తు దీనిని అమలు జరిపించుకోవడం ఒక యెత్తు.

ఈ ఆర్డినెన్సు వచ్చిన తరువాత కూడా దీని ప్రయోజనాలు కలగకుండా భూస్వాములు, గ్రామీణ పెత్తందార్లు, వారి వకాలత్ దార్లు కూడా అనేక ఆటంకాలు కల్గించవచ్చు. కాని జగన్నాథ రథచక్రాలవలె కదిలే వ్యవసాయ కార్మికవర్గం, గ్రామీణ పేద ప్రజానీకం వామపక్ష, ప్రజాతంత్ర అభివృద్ధికర శక్తుల సమైక్య కార్యాచరణతో సాగితే సత్వర ఫలితాలను సాధించవచ్చు.

అసంఖ్యాక గ్రామీణ పేద ప్రజానీకానికి సంబంధించిన ఈ యిళ్ళస్థలాల సేకరణ సమస్యపై కాంగ్రెసు, కమ్యూనిస్టు మార్క్సిస్టు తదితర పక్షాలవారందరూ కలిసి కృషి చేస్తారనీ; ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలోగల అవకాశాలను వినియోగించుకొని గ్రామీణ వ్యవస్థలో మౌలిక మార్పులు తీసుకొస్తారనీ ఆశిస్తున్నాం.

మార్క్సిస్టుపార్టీ నాయకులారా! ఎక్కడికి మీపయనం?

(1)

మార్క్సిస్టుపార్టీ నాయకులు సందిగ్ధావస్థలో ఉన్నారు. భారత రాజ్యాంగ యంత్రం బడాబూర్జువా వర్గ నాయకత్వాన నలపెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాల రాజ్యాంగమంటూ వారు చేసినసర్వేసనం గానీ సమిష్టిగా అంగీకరించిన అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ పంథా నుండి వారు విడివడటంకుని భారత దేశంలో ఇటీవలి పరిణామాలను అవగాహన చేసుకోడానికి వారికి ఎంత మాత్రం తొడ్పడడంలేదు. పరుగెత్తుతూ వంతపించుతున్న పరిణామాలు వారి ప్రత్యేకఅవగాహనకు అతీతమైనదికాదనిఎంత ఎక్కువగాసమర్థించుతున్నారో అంతఎక్కువగామార్క్సిస్టునాయకులు దుర్గ్రహపరవశులవుతున్నారు. వారి కార్యకర్తలు అంతగాందరగోళానికి లోనవుతున్నారు.

మార్క్సిస్టు నాయకుల గాభరా

"బడా బూర్జువావర్గ నాయకత్వాన గల ఈ పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గ ప్రభుత్వం-"అర్థపాసిజం లేదా పాసిజం వైపు పయనిస్తున్నట్లు ఎరబడిన ఈ ప్రభుత్వం అత్యవసర చర్యల ద్వారా కమ్యూనిస్టుపార్టీ పైనా, లేదా మార్క్సిస్టు పార్టీపైన లేదా ఏ యితర వామపక్ష పార్టీపైనా కాక కరడుగట్టిన మితవాద, భూస్వామ్య అనుకూల, సామ్రాజ్యవాద అనుకూల శక్తులమీద దాడి చేయడం, నిజంగానే మార్క్సిస్టు పార్టీ సిద్ధాంతవేత్తలను గాబరాఎరచకతప్పదు వారికార్యకర్తలను గందరగోళ పరచక తప్పదు.

ఏమిటీ భారత ప్రభుత్వ యింత ప్రవర్తన? దీని అర్థం ఏమిటి?

మార్క్సిస్టుపార్టీ అనుకుంటున్నట్లుఇదే పాసిజం అయితే, మార్క్సిస్టుపార్టీని అటుంచి, ఆర్.ఎస్.ఎస్, అనాడ్‌మార్గ్ మొదలైన పాసిస్టు సంస్థలను నిషేధించే యీపాసిజంఎటువంటి రకం పాసిజంమార్క్సిస్టుపార్టీలోఉన్నవారితోసహా మనందరిలా చరిత్ర నెర్పిన విషయం ఏమంటే పాసిజం తన దమన యంత్రాంగాన్నింతాగా పక్షప పార్టీలపైనగ; ము స్యముందు కమ్యూనిస్టుపార్టీపైన ప్రయోగించుతుందన్నదే. భారతదేశంలో అత్యంత విప్లవకరమైన లేదా ఏకైక విప్లవకరమైన పార్టీ తమ పార్టీయేనని మార్క్సిస్టుపార్టీ అనుకుంటున్నది గనుక ఆ పార్టీ బహిరంగ పార్టీగా ఎలా వుండటం తటస్థించిందీ ఆ పార్టీ నాయకులు స్వేచ్ఛగా ఉండటం ఎలా సంభవించుతుంది?

కొన్నిచోట్ల కొంతమంది మార్క్సిస్టు పార్టీసభ్యులు అత్యవసర పరిస్థితి నిబంధనల క్రింద నిర్బంధానికిలోనయ్యారంటే అభివృద్ధి నిరోధకశక్తులతోవారి అవకాశవాదయిక్యకవలింగా సేతప్ప, కార్మికుల, కర్షకుల ప్రయోజనాలకోసం పోరాడటం వల్ల కాదు. అక్కడ అక్కడ నిరంకుశ ప్రభుత్వాధికారుల దుష్ప్రవర్తన పరిధిమైన సందర్భాలను, మార్క్సిస్టుపార్టీపై విషప్రచారాన్ని దేశవ్యాపిత నిర్బంధ విధానం అమలు జరుపబడుతూందని చెప్పడానికి తార్కాణాలు కాజాలవు. మార్క్సిస్టుపార్టీని పెటాడుతున్నట్టు తమ అనుమానాలు ముందుచిత్రించేవారినాయకుల మాటలో వ్యక్తపరిచిన విషయం ఏమీలేదు. ఆలాగే శ్రీ నంబూద్రిపాద్ చెప్పిన దానినిబట్టే, తమ పార్టీ నాయకత్వంలో బహుళమైన అత్యధిక సంఖ్యాకులు అత్యవసర పరిస్థితి చర్యలకుగురికాలేదని స్పష్టం.

ఫాసిసు సంస్థలకు పొర సత్వాలా?

మార్క్సిస్టుపార్టీలోని కొందరు నాయకులు, ఫాసిస్టుసంస్థలైనఆర్.ఎస్.ఎస్., అనాడ్‌మార్గ్, ముదిలైన వాటిపై కూడా అత్యవసర పరిస్థితి చర్యలు తీసుకోడానికి వ్యతిరేకంగా ఉన్నట్లు కనపడుతూంది వీరి అభిప్రాయం ప్రకారం, మతకలహాలకు, రాజకీయ హత్యలకు పాల్పడే, సి ఐ ఎ. తో చేతులు కలిపి కుట్రలు చేసే ఫాసిస్టు సంస్థలను సైతం రాజకీయంగా మాత్రమే ఎదుర్కొని పోరాడాలి వారి పౌరసత్వ హక్కులను నిరోధించరాదు మార్క్సిస్టునని చెప్పుకునే ఎవరైనా సరే బాహాటంగా బైటపడిన ఫాసిస్టు సంస్థలకు పౌరసత్వ హక్కులు యివ్వాలని డిమాండు చేసే హీనస్థితికి దిగజారిపోతారా? అన్నది అనూహ్యమైన విషయం. గాంధీజీ హత్యచేయబడిన తరవాత ఆర్. ఎస్. ఎస్. ను నిషేధించినప్పుడు భారత కమ్యూనిస్టుపార్టీ విరసననైనాతెలిసిందా?

మార్క్సిస్టులు వంతకల్పేది ఎవరితో?

భారతదేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటనపై వెలువడిన అంతర్జాతీయ అభిప్రాయాలు సైతం మార్క్సిస్టుపార్టీ నాయకత్వానికి గుండెగాబరా కలిగిస్తున్నాయి భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని శ్రీమతి ఇందిరాగాంధీ బూటీ చేసిందనీ నియంతృత్వాన్ని నెలకొల్పిందనీ సామ్రాజ్యవాద దేశాల పత్రికలు, రేడియోలు గొంతుచించుకుంటున్నాయి. భారత దేశంగురించి బి బి సి. గగుర్పాటుకల్గించే కట్టుకథలు ప్రచారం చేస్తూంది. ఎక్కువ జర్మనీ పత్రికలు కూడా అబద్ధాలపుట్టలతో విషప్రచారం చేస్తున్నాయి హిట్లరుజర్మనీ కంటె నేటి భారతదేశ పరిస్థితులు అధ్వాన్నంగాఉన్నాయన్నారెక్స్ ప్రచారాన్ని చేస్తున్నాయి. సామ్రాజ్యవాద పత్రికలు, అవి ఎక్కువ జర్మనీవి కాని వ్వండి, అమెరికా, బ్రిటన్, పత్రికలు కానివ్వండి శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను, ఆయన ఉద్యమాన్ని "ప్రజాతంత్ర ఉద్యమ" మని అకాశాని కెత్తుతున్నాయి.

సామ్రాజ్యవాదులు తమ వర్గ ప్రయోజనాలను మర్చిపోతారా?

సామ్రాజ్యవాదులు దేనికైనా వ్రాసంసించి ఆకాశాని కెత్తినా, దేనికైనా తెగనాడినా, అది వారి అమాయకత్వంవల్ల అజ్ఞానంవల్ల కాదని కమ్యూనిస్టు నని చెప్పుకొనే ఎవరికైనా తెలుసు. వారు నైతిక దృష్టితోగాని ప్రజాతంత్ర దృష్టితోగాని ఎప్పుడు ఎవరినీ బలపరచరు. తమవర్గ ప్రయోజనాలదృష్ట్యానే లోకంలో ఖడిలోయిన తమ అనుయాయులకు ఎలా బోధపరచాలో తెలియక మార్క్సిస్టు నాయకులు సతమతమై పోతున్నారు. అయిపోక తప్పదుకూడా.

'హోచిమిన్ పార్టీకూడా రివిజనిస్టుల పార్టీయే నోహోయ్!'

భారత దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటనను సోవియట్ యూనియన్, పోలాండ్ తదితర సోషలిస్టు దేశాలు, తృతీయ ప్రపంచంలోని అభివృద్ధికర ప్రభుత్వాలు ముక్తకంఠంతో బహిరంగా బలపర్చడంకూడామార్క్సిస్టుపార్టీ అనుయాయులుకుంగిందిరగోళం కల్గించక తప్పదు. సోవియట్ యూనియన్, తదితర సోషలిస్టు దేశాలన్నీ రివిజనిస్టులు గనుక వారి అభిప్రాయాలను పరిశీలించవలసిన అవసరంలేదని మార్క్సిస్టుపార్టీ నాయకులుతమ అనుయాయులకుచెప్పి వారి అలోచనకు శృంఖలాలను విధించజూస్తున్నారు. కాని, వాస్తవం: వారి దురదృష్టవశాత్తూ హోచిమిన్ పార్టీని కూడా "రివిజనిస్టుపార్టీల" జాబితాలో వారు చేర్చవలసి వచ్చింది. ఎందుకంటే పత్రికా పార్టీ పత్రిక నామదాన్ జయప్రకాశ్ నారాయణ్‌కు, ఆయన చుట్టూ చేరిన మితవాద అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా కచ్చితమైనవై విరివిగ అవలంబించింది. భారత ప్రభుత్వం ప్రకటించిన అత్యవసరపరిస్థితి ప్రకటన అంతర్గత అభివృద్ధి నిరోధకులకు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా తీసుకొన్న చర్యగా పేర్కొని ఈ చర్యలను బలపర్చింది.

మావోయిస్టు చైనా భారతదేశ అత్యవసర పరిస్థితిని తిరనాడటంవల్ల మార్క్సిస్టు పార్టీకి ఇప్పుడు ఒరిగింది ఏమీఉండదు అనేక విషయాలలో చైనా మావోవాదులు సిగ్గుచేటైనవిధంగా సామ్రాజ్యవాదులతో చేతులు కలపడం అట్టి విషయాలలో భారతదేశం ఒకటి కావడం జరిగింది.

ఎందుకూ కొరగాని మార్క్సిస్టుల కొలబద్ధ

అత్యవసర పరిస్థితిని సామ్రాజ్యవాద పత్రికలు, రేడియోలు తెగనాడటం, సోషలిస్టు దేశాలు, ఇతర అభివృద్ధికర దేశాలు బలపర్చడం, ఈ విధంగా అంతర్జాతీయ అభిప్రాయం భిన్నంగా ఉండటం యాదృచ్ఛికం కాదు అంతర్జాతీయ అభిప్రాయాలలో వస్తున్న ఈ విభజన వెనుకగల తర్కాన్ని మార్క్సిస్టుపార్టీ విధానాల కొలబద్దతో వివరించడం కష్టసాధ్యమైన పని.

—శేషం

రాష్ట్రంలోని పలుప్రాంతాలలో నిషాశాఖ సిబ్బంది దాడులు

పరిధాన్యం, బియ్యం, సిమెంట్‌స్వాధీనం

హైదరాబాద్, సెప్టెంబరు 11

లైసెన్స్ లేకుండా సిమెంట్ వ్యాపారం చేస్తున్నందుకుగాను చిత్తూరుజిల్లా బి కొత్తకోట గ్రామంలో కుంతి కాంగానాహెడ్, దాసు వెంకట్రామయ్యకు చెందిన షాపు నుండి 52 సిమెంట్ బస్తాలను, మహబూబ్‌నగర్ జిల్లాకి చెందిన నిషాశాఖ సిబ్బంది ఇటీవల పట్టివేశారు.

గుంటూరుజిల్లా నరసారావుపేట గ్రామం వద్ద 85 బస్తాల పరిధాన్యాన్ని దొంగరవాణా చేస్తున్న లారీని గుంటూరు నిషాశాఖ సిబ్బంది ఈనెల 27న పట్టివేశారు మొత్తం రు. 12650 విలువగల లారీని, పరిధాన్యాన్ని స్వాధీనపరచుకున్నారు. లారీ డ్రయివరును, క్లీనరును అరెస్టుచేసి చేబ్రోలు పోలీసు స్టేషనులో కేసు నమోదుచేశారు.

గుంటూరుజిల్లా కోడూరువద్ద 80 బస్తాల పరిధాన్యాన్ని దొంగరవాణా చెస్తున్న మరో లారీకూడా పీడు పట్టివేశారు. రు. 17200 విలువగల లారీని, పరిధాన్యాన్ని స్వాధీనపరచుకున్నారు. లారీ డ్రయివరును, క్లీనరును అరెస్టుచేసి కేసు నమోదు చేశారు.

రికార్డులను సక్రమంగా నిర్వహించకుండా చట్టవ్యతిరేకం చేస్తున్నందుకుగాను నెల్లూరులోని శ్రీనివాస బ్రిడింగు కంపెనీ నుండి నెల్లూరు నిషాశాఖ సిబ్బంది రు 8,000 విలువగల 117 బస్తాల పరిధాన్యం, 14 బస్తాల బియ్యాన్ని స్వాధీనపరచుకున్నారు. ఈ సందర్భంగా నేరస్తులిద్దరి కంపెనీ కేసు నమోదు చేశారు

బోట్లద్వారా మద్రాసుకు తరలించేందుకుగాను అక్రమంగా నిల్వ చేయబడిన రు 4800 విలువగల 32 బస్తాల బియ్యాన్ని నెల్లూరు నిషాశాఖ సిబ్బంది పట్టివేశారు. ఈ సందర్భంగా శ్రీమతి డి. దేవసేనమ్మను అరెస్టుచేసి ముత్తుకూరు పోలీసు స్టేషనులో కేసు నమోదు చేశారు.

తమిళనాడుకు దొంగ రవాణా చేస్తున్న 65 మంది స్మగ్లర్లను కూడా వారు అరెస్టు చేశారు. బియ్యాన్ని స్వాధీన పరచుకొని తడ పోలీసు స్టేషనులో వీరిపై కేసులు నమోదు చేశారు.

పార్వతీపురం కిరోసిన్‌షాపులపై విశాఖకు చెందిన నిషాశాఖ సిబ్బంది అకస్మికదాడి జరిపి రు 8700 విలువగల 8631 లీటర్ల కిరోసిన్‌ను స్వాధీనపరచుకున్నారు. ఈసందర్భంగా జి చిట్టబ్బాయి, జి. సత్యనారాయణమూర్తిలను అరెస్టుచేసి కేసులు నమోదు చేశారు.

హైదరాబాదులోని ఎల్లారెడ్డిగూడా వద్ద పేక్ మహబూబ్‌ఖాన్ చెందిన అవరణలో రు 7 వేల విలువగల 37 క్వింటాళ్ళ బియ్యం అక్రమంగా నిల్వచేయబడి వుండగా పట్టివేశారు నేరస్తుని అరెస్టుచేసి సంజీవరెడ్డి నగర్ పోలీసుస్టేషనులో కేసునమోదుచేశారు.

రాజోలులో శ్రీవిజయలక్ష్మి రైసుమిల్లుపై కాకినాడ నిషాశాఖ సిబ్బంది దాడిచేసి జరిపిన తనిఖీలో వివిధ నిబంధనలు వుల్లంఘించబడి వున్నట్లు కనుగొనబడింది. మిల్లులో మొత్తం రు. 25,600 విలువగల 43 క్వింటాళ్ళ పరిధాన్యం; 186 క్వింటాళ్ళ బియ్యంలను స్వాధీనపరచుకున్నారు మిల్లు యజమాని కంకరావును అరెస్టుచేసి కేసు నమోదు చేశారు

తూర్పు గోదావరి జిల్లా నుండి విశాఖ జిల్లాకు 15 క్వింటాళ్ళ బియ్యాన్ని సైకిళ్ళపై దొంగ రవాణా చేస్తున్న 17 మందిని తుని-పాయకరావుపేటలవద్ద కాకినాడకు చెందిన నిషాశాఖ సిబ్బంది అరెస్టు చేశారు. రు. 6,600 విలువ గల బియ్యాన్ని, సైకిళ్ళను స్వాధీన పరచుకొని తుని పోలీసు స్టేషనులో వీరిపై కేసులు నమోదు చేశారు

పార్వతీపురం కిరోసిన్‌షాపులపై విశాఖకు చెందిన నిషాశాఖ సిబ్బంది అకస్మికదాడి జరిపి రు 8700 విలువగల 8631 లీటర్ల కిరోసిన్‌ను స్వాధీనపరచుకున్నారు. ఈసందర్భంగా జి చిట్టబ్బాయి, జి. సత్యనారాయణమూర్తిలను అరెస్టుచేసి కేసులు నమోదు చేశారు.

హైదరాబాదులోని ఎల్లారెడ్డిగూడా వద్ద పేక్ మహబూబ్‌ఖాన్ చెందిన అవరణలో రు 7 వేల విలువగల 37 క్వింటాళ్ళ బియ్యం అక్రమంగా నిల్వచేయబడి వుండగా పట్టివేశారు నేరస్తుని అరెస్టుచేసి సంజీవరెడ్డి నగర్ పోలీసుస్టేషనులో కేసునమోదుచేశారు.

రాజోలులో శ్రీవిజయలక్ష్మి రైసుమిల్లుపై కాకినాడ నిషాశాఖ సిబ్బంది దాడిచేసి జరిపిన తనిఖీలో వివిధ నిబంధనలు వుల్లంఘించబడి వున్నట్లు కనుగొనబడింది. మిల్లులో మొత్తం రు. 25,600 విలువగల 43 క్వింటాళ్ళ పరిధాన్యం; 186 క్వింటాళ్ళ బియ్యంలను స్వాధీనపరచుకున్నారు మిల్లు యజమాని కంకరావును అరెస్టుచేసి కేసు నమోదు చేశారు

ఎర్రాకుళంలో రు.5 లక్షల పట్టివేత

కొచ్చిన్, సెప్టెంబరు 14

ఎర్రాకుళంవ్యవసాయ అదాయపున్ను, అమ్మకంపన్ను శాఖాధికారులు అగస్టు నెలలో రు. 5 లక్షల పన్నుల ఎగవేతను కనుగొనారు 33 వేలను జరిమానారూపంలో వసూలు చేశారు.

మట్టన్‌చెర్రిలో ఈ రోజు ప్రముఖ కొబ్బరి నూనె వ్యాపారి గోడౌన్‌లపై అమ్మకం పన్ను కేంద్ర గూఢచారిదళం దాడిచేసి లెక్కలలో పేర్కొనని రు. 95 వేల విలువ చేసే స్టాక్‌ను పట్టుకున్నది.

ఢిల్లీలో నగలు, నగదు పట్టివేత

ఉత్తర ఢిల్లీలో ఉక్కు వ్యాపార సంస్థ ధాన్యములకు చెందిన 20 ఇనప్పెట్టెలను అదాయపు పన్నుశాఖాధికారులు దాడి చేసి రు 6 లక్షల విలువచేసే నగలను, రు 1.12 లక్షల నగదును పట్టుకున్నారు.

స్వాధీనం చేసుకున్నబంగారం, నగదుతో పాటు యీ వ్యాపారులకు చెందిన నాలుగు బ్యాంక్ లాకర్లకు సీలువేసినట్లు అదాయపు పన్నుశాఖ కమిషనర్ తెలిపారు

డబ్బు దాచి పెట్టిన ఇనప్పెట్టెలను పూజా మందిరాలలో భూమిలో పాతిపెట్టి వుంచిగా కనుగొన్నామని అయనన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో దాడులు

షాహజాన్‌పూర్‌లో ఒక కార్పెట్ డీలర్ సంస్థలపైనా, సిల్వర్‌లో ఒక శీతల కేంద్రం యజమాని సంస్థపైనా దాడిచేసి రు. 14 లక్షల మేరకు గుప్తధనం పెట్టుబడులను కలుగొనటంతోపాటు రు. 1 2½ లక్షల విలువ చేసే నగలను, రు. 95 వేల నగదును కనుగొనటం జరిగిందని లక్నోలో అధికారయుతంగా ప్రకటించారు.

ప్రజల సహకారంతో పనిచేయుటమే తన ప్రభుత్వ లక్ష్యం

గుజరాత్ ముఖ్యమంత్రి

రాజ్‌కోట్, సెప్టెంబరు 13

ప్రజలసహకారంతో ప్రభుత్వయంత్రాంగాన్ని నిర్వహించటం తమ ప్రభుత్వ లక్ష్యమని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీబాబూభాయ్ పటేల్ నేడు చెప్పారు.

రాజ్‌కోట్ వాణిజ్యమండలి, రాజ్‌కోట్ ఇంజనీరింగ్ అసోసియేషన్‌ల ఆధ్వర్యాన జరిగిన వాణిజ్య వేత్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు, అత్యంత ప్రేమతో ప్రజలకు సేవచేయాలని జనతా సంఘటన ప్రభుత్వం కోరుకుంటున్నదన్నారు.

ప్రజలకు అత్యవసర వస్తువులు సమానంగా పంపిణీ అయ్యేట్లు చూసేందుకు వాణిజ్య వేత్తలు, వ్యవసాయ దారులపై ఆంక్షలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు.

వ్యవసాయ దారులపై కేసులను తమ ప్రభుత్వం ఉపసంహరించింది, వాణిజ్య వేత్తలను అనవసరంగా వేధించవద్దని పోలీసులు, పౌర సరఫరా అధికారులను అదేశించటం జరిగిందని అయన చెప్పారు.

సౌరాష్ట్ర-కచ్‌లోసహా పశ్చిమ గుజరాత్ అవసరాలను తీర్చేందుకు సౌరాష్ట్ర ప్రాంతంలో 1000 మెగావాట్ల అణువిద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పవలసింది కేంద్రాన్ని కోరటం జరిగిందన్నారు.

కేంద్రంతో మామూలు సంబంధాలు

కేంద్రంతో గుజరాత్ ప్రభుత్వానికి మామూలుసంబంధాలువున్నవని, కేంద్రంతో తమ సంబంధాలు దెబ్బతిన లేదని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

కేంద్రానికి లేదా ఇతర రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన ఎదరైనా వ్యక్తి గుజరాత్‌లో వుంటున్నట్లు తమవద్ద సమాచారం లేదని, అటువంటి సమాచారం ప్రభుత్వానికందితే ఆ వ్యక్తులపై చర్య తీసుకోగలమని చెప్పారు.

రాష్ట్రంలో రెండు కాంగ్రెస్‌లు విలీనమయ్యే సమస్యే లేదన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నాలు సాగుతున్నట్లు తనవద్ద అచ్చితమైన సమాచారముందన్నారు.

ఫిరాయింపులకు స్థానంలేదు

గుజరాత్ రాజకీయాలలో ఫిరాయింపులకు స్థానంలేదని, ఫిరాయింపు దుష్పరిణామాలను ప్రజలు ఇప్పటికే అనుభవించారని ఇక్కడ జనతా సంఘటన, కిసాన్ మజ్‌దూర్ లోక్ పక్ష కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయనన్నారు.

అప్రమత్తతతో వుండ వలసిందిగా ను, ఫిరాయింపుదారులు ప్రభుత్వాన్ని ఏర్పరచకుండా చూడవలసిందిగానూ అయనప్రజలకు విజ్ఞప్తి చేశారు

ఉర్దూ భాష అభివృద్ధికి చర్యలు

రాష్ట్రపతి హామీ

హైదరాబాద్, సెప్టెంబరు 13

ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలి అహ్మద్ నేడు హామీ ఇచ్చారు

ఆంధ్రప్రదేశ్ అంజుమన్ తరఫున ఉర్దూ భవనకు జరిపిన సన్మానానికి సమాధానం చెప్తూ శ్రీఅహ్మద్, ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నవని తెలిపారు.

జాతీయ భాషలలో ఉర్దూ ఒకటని, స్వాతంత్ర్య పోరాటం సమయంలోనూ, అలాగే జాతి పునర్నిర్మాణంలోనూ ఉర్దూ కవులు ప్రముఖ పాత్ర వహించారనీ ఆయనన్నారు

ఉర్దూ బోధన భాషగా గల విద్యా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్‌లను అవసంహరిస్తున్నదన్న ఫిర్యాదును త్రిస్తూ వస్తూ. ఈ విషయంపై రాష్ట్రముఖ్యమంత్రి, విద్యామంత్రులతో తాను చర్చించానని ఈ విషయాన్ని పరిశీలించగలమని వారు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

సముద్రంలో బస్సుపడి 48 మంది మృతి

కోస్టారికా, (కోస్టారికా) సెప్టెంబరు 14

శాన్‌జోసుకు పశ్చిమంగా 100 కిలోమీటర్ల దూరంలో ఒక బస్సు ప్రమాదంలో పడిపోయి 48 మంది చనిపోయారని ఇక్కడ ప్రకటించారు.

మరో ముగ్గురు ప్రయాణీకులకు తీవ్రంగా గాయాలు తగిలాయి

బస్సు డ్రైవరుతోసహా 8 మంది ప్రయాణీకులు గాయపడకుండ బయటపడ్డారు.

ప్రపంచంలో రోజూ వెయ్యిమంది ఆత్మహత్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

ప్రపంచంలో ప్రతిరోజూ 1000మంది ప్రజలు ఆత్మహత్యలుచేసుకుంటున్నారు. వారిలో 110మంది భారతీయులుఉన్నారని హోంమంత్రిత్వశాఖ అధికారి నేడు తెలియజేశారు.

భారతదేశంలో 1972 లో 48 601 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారనీ, 1971 లో వారి సంఖ్య 43,677 అనీ, క్రిమినాలజీ, పారెన్సిక్ సంస్థ అధికారి డాక్టర్ కె. యస్. ఖన్లా తెలిపారు.

1968-72 సంవత్సరాల మధ్య కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడులలో ఆత్మహత్యల సంఖ్య స్థిరంగా వుందనీ, యితర రాష్ట్రాలలో ఆ రేటు పెరిగిందనీ ఇక్కడ జరిగిన "ఆత్మహత్యలపై గోష్ఠి"లో డాక్టర్ ఖన్లా ప్రవేశపెట్టిన పత్రంలో తెలియజేశారు.

జమ్మూ-కాశ్మీరులలో ఆత్మహత్యల రేటు తక్కువగావుంది. కాని 1972 లో 150 శాతం పెరిగింది. (1971 లో రెండే రెండు ఆత్మహత్యలు జరగ్గా, 1972 లో ఆ సంఖ్య 33కు పెరిగింది.) నాగాలాండ్‌లో ఆత్మహత్యల రేటు 300 శాతం, రాజస్థాన్ 59 శాతం, అస్సాంలో 38 శాతం, కర్ణాటకలో 35 శాతం పెరిగాయి.

కోస్తాప్రాంతరాష్ట్రాల్లో ఆత్మహత్యల రేటు ఎక్కువగావుంది. ఆత్మహత్యలు చేసుకున్న వారిలో 60 శాతం మంది పురుషులే.

భయంకర వ్యాధులు సోకి ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు. అంతేకాక అత్త మామలతోను, భార్యాభర్తలమధ్య కలహాలుకూడా ఆత్మహత్యలకు కారణాలే అత్యధిక సంఖ్యాకులు విషం తీసుకుని, ఉరి తీసుకుని, నీళ్ళల్లో పడిపోయి ఆత్మహత్యలుచేసుకుంటున్నారని అయన తెలిపారు.

మొత్తం ఆత్మహత్యలలో నాలుగవవంతు మంది 18 సంవత్సరాల లోపు పిల్లలే.

1972 లో 366 మంది ఆత్మహత్యలు చేసుకోవడం ద్వారా బెంగుళూరు అగ్రస్థానంలో వుంది ముంబాయిలో 221 మంది బొంబాయిలో 175 మంది, కలకత్తాలో 33 మంది. ఢిల్లీలో 131 మంది 1972 లో ఆత్మహత్యలు చేసుకున్నారు.

ఆశావహంగావున్న ఆర్థిక వ్యవస్థ

వి.కె.ఆర్.వి. రావుప్రసంగం

మద్రాసు, సెప్టెంబరు 13

1975-76 సంవత్సరం భారత ఆర్థిక వ్యవస్థకు ఆశావహమైన సంవత్సరమని మాజీ కేంద్రమంత్రి శ్రీ వి. కె. ఆర్ వి రావు నేడు అభివర్ణించారు.

బిక్కి రథయితిల అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ప్ర

నూతన ఆర్థిక కార్యక్రమం అమలుకు వామపక్ష పార్టీల ఐక్యతావశ్యకత

కమ్యూనిస్టుపార్టీప్రధానకార్యదర్శి శ్రీ చంద్రరాజేశ్వరరావుఉద్ఘాటన

కలకత్తా, సెప్టెంబరు 13

నూతన ఆర్థిక కార్యక్రమం సత్వర అమలుకు కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీ తదితర వామపక్ష ప్రజాతంత్ర పార్టీల, ప్రజా సంఘాల ఐక్యత నేటి తక్షణావసరమని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు నేడిక్కడి ఎర్రికోట సమావేశంలో ఉద్ఘాటించారు.

అభివృద్ధి నిరోధక, సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడడానికి ప్రజలను సమీకరించేందుకుకూడా ఈ ఐక్యత అవసరమని అయన సమీక్షించారు.

ప్రగతిశీలురోధకుల కుట్రలకిపోకుండా ప్రగతిశీల శక్తులతో సన్నిహితం కావలసిందిగా అన్ని రాష్ట్రాల్లోను మార్క్సిస్టుపార్టీ కేడర్లకు అటు అగ్రనాయకత్వానికి తమ పార్టీ విజ్ఞప్తి చేస్తున్నదని శ్రీ రావు వివరించారు.

అయితే మార్క్సిస్టుపార్టీ ఉన్నత స్థాయి నాయకత్వానికి చేసిన విజ్ఞప్తులకు సంబంధించి సానుకూల ఫలితాలు యివ్వటివరకు సాధింపబడి లేదన్నారు.

కమ్యూనిస్టుపార్టీలో చేరిక

అత్యవసర పరిస్థితి అనంతరం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో 1,00 మందికి పైగా మార్క్సిస్టు పార్టీ సభ్యులు భారత కమ్యూనిస్టుపార్టీలో చేరారన్నారు.

మార్క్సిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ, మరికొన్ని వామపక్షాలు ప్రదానపట్ల, కాంగ్రెస్ పట్ల గ్రద్ధి విద్వేషంతో దురదృష్టవశాత్తు అభివృద్ధినిరోధకులతో చేతులు కలిపే ఆత్మహత్యాసదృశవైఖరిని అవలంబిస్తున్నాయని శ్రీ రావు విచారం వ్యక్తం చేశారు.

అత్యవసరపరిస్థితి, ప్రధాన తీసుకున్న చర్యలు మూలంగా దేశంలో ప్రస్తుతానికి ప్రమాదం నివారింపబడిందని, 20 అంశాల కార్యక్రమాన్ని దేశప్రజలు ముఖ్యంగా శ్రామిక వర్గాలు హర్షించిందన్నారు.

ఇజ్రాయిల్‌కు నిరసన

లండన్, సెప్టెంబర్ 12

ఇజ్రాయిల్ దురాక్రమణను ఖండిస్తూ, ఆక్రమిత అరబ్ దేశాల నుండి ఆ దేశం ఉపసంహరించుకోవాలని 70 దేశాల పార్లమెంటేరియన్ల ప్రాతినిధ్యం కల అంతర్జాతీయ పార్లమెంటరీ యూనియన్ తీర్మానించింది.

ఐదు రోజులు పాటు జరిగిన యూనియన్ 62 వ సమావేశంలో ఈ తీర్మానానికి అనుకూలంగా 483 ఓట్లు ప్రతికూలంగా 215 ఓటు రాగా 57 గురు గైరుహాజరయ్యారు. అనేక అలీన 'దేశాలు, అరబ్ సోషలిస్టు దేశాలూ తీర్మానాన్ని బలపరచగా, ఎక్కువ దేశాలు వ్యతిరేకించాయి.

తీర్మానాన్ని విద్వేషంతో వ్యతిరేకిస్తామని ఇజ్రాయిల్ ప్రతినిధి అన్నారు

1975 లో మాడ్రిడ్ (స్పెయిన్) లో జరిగే యూనియన్ మహాసభకు పాలస్తీనా విముక్తి సంస్థకు పరిశీలకస్థానం నివ్వాలని ఓటింగ్‌కు ముందు సభ తీర్మానించింది. ప్రస్తుత సభకు కూడా పాలస్తీనా విముక్తి సంస్థ ప్రతినిధులు పరిశీలకులుగా రావడం ఇదే ప్రథమం

బ్రిటన్‌లో నివసిస్తున్న భారతీయ ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇటీవల తీసుకొన్న చర్యలకు తొడ్పాటును భారత ప్రజలకు తెలిపేందుకు బ్రిటన్‌లో నివసిస్తున్న 25 మంది సభ్యులుగల భారతీయ ప్రతినిధివర్గం నేడిక్కడకు వచ్చింది.

వారు యిక్కడి వుండేకాలంలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకుంటారు'

విమానాశ్రయంలో ప్రతినిధి వర్గానికి పంజాబ్ రెవిన్యూ మంత్రి శ్రీ ఉమరావ్ సింగ్, శ్రీ యస్ పాల్ కపూర్, శ్రీ యం. సిరిరి, శ్రీ పత్‌పాల్ కపూర్, పార్లమెంటు సభ్యులు పంజాబ్ సింధి బ్యాంక్ చైర్మన్ శ్రీ ఇంద్రజిత్ సింగ్ స్వాగతం చెప్పారు

ఈ వారం ప్రారంభంలో బ్రిటన్‌లో నివసిస్తున్న భారతీయులు శ్రీమతి గాంధీకి తొడ్పాటును ప్రకటిస్తూ పెద్ద ప్రదర్శన జరిపారు.

బారత్-హంగరీల మధ్య వ్యవసాయ ఒప్పందం

సంతకాలు పూర్తి అయినట్లు శ్రీ జగ్ జీవన్‌రాం వెల్లడి

బుడాపెస్టు, సెప్టెంబరు 13

వ్యవసాయం, ఆహార పరిశ్రమ, మొక్కల పెంపకం, ఎరువుల పెంపకం ప్రత్యేకించి కోళ్ళ పెంపకం, పందుల ఉత్పత్తిలో హంగరీతో సహకారం నెరపేందుకై ఒప్పందంపై తాను సంతకాలు పెట్టినట్లు కేంద్ర వ్యవసాయ మంత్రి జగ్‌జీవన్‌రామ్ నేడు చెప్పారు

వరద నిరోధానికి హంగరీలో అమలు జరిపిన పద్ధతులను తాను ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించినట్లు యిక్కడి జరిగిన పత్రికా గోష్ఠిలో ఆయన చెప్పారు.

దేశంలో అభివృద్ధి జలాలను సక్రమంగా వినియోగించే సమస్యపై హంగరీ సహాయం భారత్‌కు అవసరమని జలాల పరిరక్షణ ఒప్పందంపైనకూడా ఉభయదేశాలు సంతకాలు పెట్టాయనీ ఆయన తెలియజేశారు.

పోర్చుగల్ ప్రభుత్వంలో చేరేందుకుకమ్యూనిస్టుపార్టీ షరతులు

లిస్బన్, సెప్టెంబరు 12

"కార్మికవర్గ విజయాలను ప్రధానంగా వ్యవసాయ సంస్కరణలు, ఎర్రిమందల జాతీయకరణను గౌరవించని ఏ ప్రభుత్వాన్నీ అయినా వ్యతిరేకిస్తాం" అని పోర్చుగల్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అల్వారో కున్హాల్ చెప్పారు

నూతన ప్రభుత్వంలో చేరేందుకు పార్టీ షరతులను గురువారం రాత్రి అయిన ఏపరించారు

వచ్చే మంత్రివర్గంలో యితర పార్టీల అనధికార ప్రతినిధులతోపాటు తమ పార్టీ తాలుకూడా వ్యక్తిగత బద్ధులుగా (పార్టీ ప్రతినిధులుగా కాకుండా) ఉండేందుకు అభ్యంతరం లేదన్నారు. అలాంటి వారిలో సోషల్ డెమొక్రటిక్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీలు కూడా ఉండవచ్చునన్నారు

స్పినోలా అరెస్టుకు, విచారణకు ఉత్తర్వు

జనరల్ అంటోనియో డిస్పినోలా పోర్చుగల్‌కు తిరిగి వస్తే అరెస్టుచేసి విప్లవ సైనిక కోర్టు విచారణ జరుపుతుందని గురువారం రాత్రి సుదీర్ఘమైన సమావేశం జరిపిన విప్లవ మండలి నిన్న ఉదయం ప్రకటించింది

గత మార్చినెల 11వ తేదీన పోర్చుగల్‌లో సైనిక కుట్ర వెనుక స్పినోలా హస్తంపై ఎక్కువగా పాఠకులకు పరిజ్ఞానమే. ఆ కుట్ర విఫలమైన తర్వాత ఆయన బ్రెజిల్‌లో ఆశ్రయంపొంది మళ్ళీ పారిపోవచ్చి మకాం పెట్టాడు పోర్చుగల్ ప్రభుత్వ వ్యతిరేకులందరితో పారిస్‌లో చర్చలు జరుపుతూ విప్లవ ప్రతీమాత ఉద్యమ నాయకుడిగా తిరిగి లిస్బన్ రావాలని స్పినోలా చూస్తున్నారు.

19మందితో విప్లవ మండలి

పోర్చుగీస్ సాయుధ దళాల విప్లవ మండలిలో ఇకనుంచి అధ్యక్షుడు గోన్సాల్వేతో సహా 19 మంది ఉంటారు.

నిన్న ఉదయం ముగిసిన ఈ విప్లవ మండలి సమావేశం అనంతరం ఈ విషయం ప్రకటించారు. ఇందులో మొదట 30 మంది సభ్యులుండేవారు. ఆగస్టు ప్రారంభంలో మాజీ విదేశాంగమంత్రి మెలో అంటూన్స్ నాయకత్వాన ఉన్న 9 మంది కమ్యూనిస్టు వ్యతిరేక సైన్యాధికారులు ఉపసంహరించుకోవడంతో 21 మంది సభ్యులున్నారు.

వదాది, నొకా, వైమానిక దళాలు తమ తమ అసెంబ్లీలనుండి విప్లవ మండలికి ముగ్గురు ప్రతినిధులను ఎన్నుకుని పంపుతాయి

అన్ని సరుకుల్లోను సోల్ సెల్లింగ్ ఏజెన్సీ రద్దు

కేంద్ర మంత్రి సూచన

కొచ్చిన్, సెప్టెంబరు 13

ప్రస్తుత పరిస్థితిలో సామాన్య మానవుని కొనుగోలుకు సంబంధించిన ప్రతి వస్తువుకు సంబంధించి సోల్ సెల్లింగ్ ఏజెన్సీ పద్ధతిని రద్దుచేయాలని కేంద్ర పరిశ్రమల పౌర సరఫరాలశాఖ సేటిమంత్రి శ్రీ ఎన్. జార్జి నేడిక్కడ సూచించారు.

ఈ దృష్టితోనే ప్రభుత్వం గత వారం వందదార, వనస్పతి అమ్మకాల్లో సోల్ సెల్లింగ్ ఏజెన్సీని రద్దు చేసిందన్నారు

ఇతర వస్తువుల అమ్మకాల్లో కూడా ఇదే రకమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

శెలవుపై అర్జెంటైనా అధ్యక్షురాలు

బ్యూనోస్‌ఎర్స్ సెప్టెంబరు 13

చాలాకాలంగా అస్వస్థురాలుగా ఉన్న అర్జెంటైనా అధ్యక్షురాలు ఇస్సెలా పెరాన్ రేపు ఆఫీసు కార్యక్రమాలకు పూర్తిగా స్వస్తివిస్తారు.

ఆమెవచ్చే అక్టోబరు 17 న తిరిగి ఆఫీసు కార్యక్రమాలు చూచుకోవడం ప్రారంభిస్తారని అధికార ప్రకటన తెలిపింది. అయితే ఆమె తిరిగి ఆఫీసుకు వచ్చేసూచనలు లేవని ఎ. పి విలేకరి కథనం. అక్టోబరుదాకా ఆమె సెలవులోవుంటూ విశ్రాంతి తీసుకుంటారని అధికార ప్రకటన తెలిపింది.

ఆమె స్థానంలో తాత్కాలిక అధ్యక్షులుగా లూడర్ పనిచేస్తారు తాను కేవలం తాత్కాలిక అధ్యక్షుడినని తాను మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడం అత్యంతలేనివి అని ఆయన ఒక దినపత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు

శ్రీమతి పెరాన్ 105 రోజులు మాత్రమే అధ్యక్షురాలుగా ఆఫీసులో పనిచేశారు.

లైన్‌వద్ద తిరిగి భూకంపం

అంకారా, సెప్టెంబర్ 13

టూర్కు టర్కీ టూకడంలో ఎర్జనాథ్ మైన లైన్ పట్నంవద్ద నిన్న మరొక భూప్రకంపనవల్ల 60 ఇళ్ళు నేలమట్టమయ్యాయి అయితే ఎవరూ మరణించిన వార్తలు లేవు.

భూసేకరణ చట్టం సవరణకు ఆర్డినెన్స్

రాష్ట్ర గవర్నర్ చేజారి

హైదరాబాద్, సెప్టెంబరు 13

టూసేకరణ కార్యక్రమాన్ని త్వరితం చేయటానికి, పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలను ఎక్కువగా సేకరించుటకు ప్రభుత్వానికి వీలుకల్పించేందుకు భూసేకరణ చట్టాన్ని సవరిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేశారు.

1975 భూసేకరణ ఆర్డినెన్స్ (సవరణ) నిన్నటినుండి అమలులోకి వస్తుంది

ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రు. 10 కోట్లు వ్యయంతో భూములను సేకరించాలని తలపెట్టిందని అధికారిత్యా తెలపబడింది.

భూసేకరణ చట్టంలోని సెక్షన్స్ 4, 6 క్రింద నోటిఫికేషన్లు, ప్రకటనలు చేయడానికి ఈ ఆర్డినెన్సుక్రింద జిల్లా కలెక్టర్లకు అధికారాలు లభిస్తాయి.

చట్టపమ్మతమైన ఈ నోటిఫికేషన్లు రాష్ట్ర ప్రభుత్వ గెజెట్‌లో గాకుండా ప్రకటనలు త్వరితంగా జరిగేందుకు జిల్లా గజిట్‌లో ప్రకటింపబడతాయి.

నష్టపరిహారం రు 500 లకు మించి చెల్లించాల్సిన పరిస్థితిలో 6 వార్షిక వాయిదాల్లో 6 శాతం వడ్డీతో చెల్లింపబడుతుంది.

ఇందువలన ప్రస్తుతమున్న నిధులతోనే బలహీనవర్గాలకు ఎక్కువ ఇళ్ళ స్థలాలను త్వరితంగా సేకరించడానికి ప్రభుత్వానికి వీలుకలుగుతుంది.

15 లక్షల 90 వేల కుటుంబాలకు ఇళ్ళ స్థలాలను పంపకార్పడానికి రు. 45 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేయబడింది.

ప్రభుత్వ భూములు లభించకపోవడం పేదలకు ఇళ్ళ స్థలాలకై ప్రైవేటు భూములను సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కార్యక్రమాన్ని చేపట్టింది.

అమరజీవి సుంకర సంస్మరణసభ

విజయవాడ, సెప్టెంబరు 13

సెప్టెంబరు 20 వ తేదీ సాయంత్రం 6గంటలకు హనుమంతరాయగ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘాల సంయుక్త ఆధ్వర్యాన అమరజీవి, సుప్రసిద్ధ అభ్యుదయ కవి సుంకర సత్యనారాయణ సంస్మరణ సభ జరుగుతుంది

ప్రముఖ రాజకీయ నాయకులు కళాకారులు, రచయితలు, తదితర ప్రముఖులు ఉపన్యసిస్తారు.

ప్రధాని సహాయనిధికి రు. 50వేలు విరాళం

హైద్రాబాద్, సెప్టెంబర్ 13

ప్రధాని సహాయనిధికి పిఠాపురం పేపర్ మిల్సు రు. 50 వేలు విరాళాన్ని అందచేసినట్లు ఒక పత్రికా ప్రకటనలో తెలపబడింది.

మధ్యప్రదేశ్ భూముల పంపిణీ కార్యక్రమం

భోపాల్, సెప్టెంబర్ 13

మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయం ప్రకారం గ్రామీణ పేదలకు, ప్రత్యేకించి ఆదివాసులకు హరిజనులకు సాగుకు లాభకరైన భూమును పంచే కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఇందుకు ఇప్పటివరకు 15 లక్షల హెక్టార్ల భూమిని కేటాయించిందని అధికార వర్గాలు తెలిపాయి.

ఆ భూమిని రెవిన్యూ డిపార్టుమెంటుకు బదిలీచేయడంలాంటి మామూలు పద్ధతులు అనుసరించడంవల్ల జాప్యం జరుగుతుందిగనుక, అందుకు ఎదురుచూడకుండా ముందు నేరుగా భూమిని పంచే కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఇందుకు తగినవిధంగా జిల్లా కలెక్టర్లకు, డివిజనల్ హెడ్డు అధికారులకు ఉత్తర్వులు జారీచేయబడ్డాయి

ఈ భూమిని ప్రస్తుతమున్న చట్టం ప్రకారం, విధానాల ప్రకారం రెవిన్యూ డిపార్టుమెంటు ఎంపికచేస్తుంది.

విజయవాడలో జాతీయస్థాయి షటిల్ పోటీలు

విజయవాడ, సెప్టెంబరు 13

అఖిలభారత ఉన్నతస్థాయి షటిల్ బాడ్మింటన్ పోటీలు విజయవాడలో అక్టోబరులో జరగనున్నవి

థామస్ కప్ పోటీలో పాల్గొనే భారతజట్టు సభ్యులను యీ పోటీలలో ఎంపిక జేస్తారు.

పోటీల నిర్వహణకు ఆంధ్ర షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ విజయవాడ మున్సిపల్ స్టేడియంలో కార్యాలయాన్ని ప్రారంభించింది అన్ని రకాల ఉత్తర ప్రత్యుత్తరాలు కార్యదర్శి, ఆంధ్రషటిల్ అసోసియేషన్, మున్సిపల్ స్టేడియం, విజయవాడ10 అడ్రసుకు జరపవలసివుంటుందని కార్యదర్శి శ్రీ ని తుంగిరావు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేస్తున్నారు

జాతీయస్థాయితో షటిల్‌పోటీలు ఆంధ్రలో జరగనుండటం యిదే ప్రథమం.

గార్షియా ప్రజల గోడు

పోర్టులూయీ (మారిషస్), సెప్టెంబరు 1.

డిగోగార్షియాలో అమెరికా అణు స్థావరం నెలకొల్పేందుకు, బ్రిటన్ - అమెరికాలు అక్కడినుండి తరలించిన 1000 మందికి పైగా ప్రజలు కొంపా గోడు కోల్పోయి, యిప్పుడు మారిషస్‌లో దుర్భరదారిద్ర్యం అనుభవిస్తూ జీవితాలు వెళ్ళబుచ్చుతున్నారు.

డిగోగార్షియా ప్రజలు తమకుగల యిళ్ళను అక్కడి కొబ్బరి, జాతి వగైరా తోటలను పరిశుభ్రమైన వాతావరణాన్ని, అంతవరకు అక్కడి వారు అనుభవిస్తూవచ్చిన సాంఘిక ప్రయోజనాలను వాటు పోగొట్టుకున్నారు డిగోగార్షియాకు సుమారు 1000 కి లో మీటర్ల దూరంలోవున్న మారిషస్‌లో వారు చెయ్యడానికి పనులు లేక, తలదాచుకోవడానికి తగిన గూడులేక దుర్భర దారిద్ర్యంలో జీవితాలు గడుపుతున్నారు.

డిగోగార్షియాలో ప్రజలు ఎవరూ నివసించడంలేదనే భ్రాంతిలో బ్రిటన్, అమెరికా ప్రజలు ఇంతవరకుఉన్నట్లు ఇక్కడి ప్రభుత్వవర్గాల ద్వారా తెలియవస్తోంది. అక్కడ ప్రజలు వున్నట్లు ఎవరికైనా తెలిసినా, వారి పునరావాసానికి పరిహారంగా డబ్బుచెల్లించినట్లుప్రచారిస్తున్నారు.

తాత్కాలికానికి సుమారు 1200 జనభాగల 420 కుటుంబాలను మారిషస్‌కు తీసుకుపోయేందుకు, మారిషస్ ప్రభుత్వానికి 8 50 వేల పౌండ్లు గార్షియాదీవిపై హక్కు వదులుకోడానికి 35 లక్షలపౌండ్లు మాత్రమే బ్రిటన్ యిచ్చింది.

డిగోగార్షియా ప్రజలు కొద్దిమంది రేవు కార్మికుల పాటిలో నివసిస్తూంటే. అధిక సంఖ్యాక ప్రజలు పోర్టులూయీ వెలుపలి ప్రాంతాలలో పూరిగుడిసెలలో నివసిస్తున్నారు. గత ఫిబ్రవరిలో వచ్చిన తుఫానుకు ఆ కొంపలు మరింత దెబ్బతిని పోయాయి.

అయితే వారిలో చాలామంది పనులు చేస్తున్నారనీ, మారిషస్ ప్రజల వలెనే కొందరికి వృద్ధాప్య పింఛను అర్హత కలదనీ ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

కొందరిని, మారిషస్‌కు 1000 కిలోమీటర్ల దూరంలోవున్న అంగవేగాకు పంపాలని తమ ప్రభుత్వంయోచిస్తోందనీ, ఇప్పటికీ ఉపాధిలేకుండావున్నవారికి ఉపాధి కల్పనకు ప్రయత్నిస్తోందనీ, మరో కి నెలలవరకు కొత్తయిళ్ళ నిర్మాణానికి పథకాలు లేకపోయినా, తాత్కాలికంగా ఏర్పాటుచేసిన యిళ్ళు యివ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

అయితే డిగోగార్షియా ప్రజలు తాము తమ దేశం వెళ్ళిపోతామని తటపటాయిస్తూ చెబుతూనే వుంటారు. తమకు ఏవో ప్రయోజనాలు కల్పించడం మాత్రం అటుంది, నగదు సహాయం చెయ్యవలసిందిగా కోరుతారు. వారికి తినడానికి తిండి కూడా దొరకడం లేదనీ, ఒక్కొక్కప్పుడు పిల్లలు కూడా తిండి లేకుండానే వుంటారనీ వారు తెలిపారు

డిగోగార్షియాకు సమీపంలో వున్న పెరోస్‌కు తాము వెడతామని, అక్కడి తాము కొబ్బరి, జాతి తోపులలో పని చేసుకుంటామనీ, అక్కడి తమకు మంచిపని పరిస్థితులు, వేతనంపై సెలవులు, వైద్య సహాయం లభిస్తుందని చెబుతారు.

తమకు డబ్బు, పశువులను యిస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసిందని ఒకస్త్రీ చెప్పింది.

ఆ ఎక్కడనేవున్న మరొక వ్యక్తి "మాకు యిల్లు. కొంతభూమియిస్తే, మేం పశువులను పెంచుకుని సంతృప్తిగా జీవిస్తాం" అని చెప్పారు.

అయితే వారు యీ మార్పును అనుగుణంగా పద్ధుబాటు చేసుకోలేకపోతున్నారు. 1966 నుండి 1972 వరకు వారికి పూర్వపునివాసాన్ని ఏర్పాటు జరగనందున వారు ఇక్కడకు వచ్చిన తర్వాత కొంతమంది పిల్లలు కూడా పుట్టారు "మాకుఏవోవాగ్దానాలు చేశారు". కాని అవి కార్యరూపం దరించలేదన్నట్లు వారు నిస్పృహ వ్యక్తం చేస్తున్నారు.

ఐ. ఎస్. ఐ. ద్వారా కార్మికులకు ఎక్కువ సౌకర్యాలు

మద్రాస్, సెప్టెంబరు 12

కార్మిక భీమా పథకం ద్వారా కార్మికులకు ఇంకా ఎక్కువ సౌకర్యాలు కల్గించాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె వి రఘునాథరెడ్డి నేడిక్కడ కోరారు.

రు. 60 లక్షల వ్యయంతో నిర్మించబడుతున్న ప్రాంతీయ కార్మిక భీమా సంస్థ భవనానికు శంకుస్థాపన చేస్తూ కార్మిక భీమా పథకం ద్వారా కార్మికులకు అందుతున్న సేవలు సక్రమంగా వున్నప్పటికీ, ఇంకా మరింతగా సేవ జరగాలని అన్నారు.

పథకంవర్తించే కార్మికులు, ఈ సంస్థ నిర్బంధ మధ్య వదాదగాహన, సహృద్భావన వాతావరణం ఏర్పాటు కావాలని అన్నాడు.

కార్మిక భీమా పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖర్చుకు సంబంధించిన పరిమితిపై ఆంక్షలు కేంద్రం తొలగించాలని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ రాజారాం విజ్ఞప్తి చేశారు

కార్మిక భీమా పథకాన్ని విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపుతున్నదని ఆయన అన్నారు.

మరో 35 లక్షల మందికి కార్మిక భీమా పథకం విస్తరింపు

5 వ ప్రణాళికాంతానికి కార్మిక భీమా పథకం మరో 40 నుండి 35 లక్షల మందికి విస్తరింపచేయబడుతుందని కార్మిక భీమా పథకం డైరెక్టర్ శ్రీ టి. ఎస్. లక్ష్మీనారాయణ్ నేడిక్కడ తెలిపారు

దీనితో ప్రస్తుతమున్న 43 లక్షల సంఖ్య దాదాపు 75 లక్షలకు పెరుగుతుందని తెలిపారు.

ఇందువలన ఈ పథకంవల్ల ప్రయోజనం పొందేవారిసంఖ్య ఒక కోటి అరవయి లక్షల నుండి మూడు కోట్లకు పెరుగుతుందని ఆయన తెలిపారు.

షావులు, బ్యాంకులు, ఇన్సూరెన్సు, గనులు, తోటల్లో పనిచేసే కార్మికులకు తదితర రంగాలకు చెందిన కార్మికులకు యీ పథకం విస్తరింపబడుతుందని కూడా అన్నారు.

కమ్యూనికేషన్ల విధానం రూపొందించే ప్రయత్నం

గుజ్రాల్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13

కమ్యూనికేషన్ల విధానాన్ని రూపొందించడానికి ప్రణాళికా సంఘం ప్రయత్నిస్తున్నదని ప్రణాళికాశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఐ కె గుజ్రాల్ నేడిక్కడ తెలిపారు.

ఇంతవరకు అటువంటి విధానం లేదని ఆయన అన్నారు

చిన్నతరహా ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల అభివృద్ధి సదస్సును ఆయన ప్రారంభిస్తూ సామాజిక పరివర్తన కొరకు చేసే ప్రయత్నంలో రేడియోలకు, టి. వి. సెట్లకు లైసెన్సింగ్ అటంక కరంగా లేక ప్రోత్సాహకరంగావున్నదా పరిశీలించాలని వున్నదని ఆయన అన్నారు,

ప్రణాళికవనరులమీద ఆధారపడివుందని కీలకరంగాలపై కేంద్రీకరించాల్సివుందని అన్నాడు.

పాకిస్తాన్ దుస్సాహసం విఫలంకాక తప్పదు

విశాఖలో మంత్రి మీర్జా హెచ్చరిక

విశాఖపట్టణం, సెప్టెంబరు 13

పాకిస్తాన్ గనక భారత్‌పై దుస్సాహసానికి దిగితే యింతకు ముప్పుటికంటే అది మరింత ఘోరంగా విఫలం కాకతప్పదని రక్షణోత్పత్తిశాఖ స్టేటుమంత్రి శ్రీ రామ్ నివాస్ మీర్జా నేడిక్కడ పత్రికా సమావేశంలో హెచ్చరించారు.

అన్ని పొరుగుదేశాలతోను స్నేహసంబంధాలు కలిగి వుండడమే భారతదేశం మౌలిక భావమని యీలక్ష్యంలోనే నిమ్లా ఒప్పందం చేసుకోవడం జరిగిందని శ్రీ మీర్జా వివరించారు.

నిమ్లా ఒప్పందాన్ని తూ చా పాటించాలనుకుంటున్నామని అయితే దురదృష్టవశాత్తు పాకిస్తాన్ ఇందుకు సహకరించడం లేదని ఆయన అన్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటన అనంతరం పాకిస్తాన్ చేసిన ప్రకటనలు వ్యక్తీకరించిన దోరణులు దాని తాత్సావ వుద్దేశాలను తెలుపుతున్నాయన్నారు.

పాకిస్తాన్ దాడిచేసే ప్రమాదం వున్నదా అన్న ప్రశ్నను ఆయన దాటవేశారని యు ఎన్, ఐ విలేకరి కథనం

పాకిస్తాన్ ఇటీవల విదేశాల సాయంతో 1971 యుద్ధంలో కోల్పోయిన ఆయుధాలను తిరిగి భర్తీ చేసుకున్నట్లు తనకు స్పష్టంగా తెలుసునని, ఈ విషయాన్ని జాగ్రత్తగా దృష్టిలో పెట్టుకునే మన రక్షణ కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని తెలిపారు.

ఏ ఆకస్మిక పరిణామాన్ని ఎదుర్కోడానికైనా భారతదేశం సిద్ధంగావున్నదని, పాకిస్తాన్ కంటే భారత సంసిద్ధతే మెరుగైనదని ఆయన అన్నారు.

త్వరలో "అజిత్" అనే యుద్ధ విమానం ఉత్పత్తి ప్రారంభమవుతుందన్నాడు.

సిండికేట్‌కు 200 మంది రాజీనామా

సూరత్, సెప్టెంబర్ 13

గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ అనుకూలవర్గమైన సూరత్ జిల్లా ఇల్సాడ్ తాలూకాలో 200 మంది కార్యకర్తలు సిండికేటుకు రాజీనామా చేశారు.

గత గురువారం కాంగ్రెసులో చేరిన శ్రీ హితేంద్రదేశాయ్ ఈ విషయాన్ని అహ్మదాబాద్‌లో ధృవీకరించారు.

రాజీనామాచేసినవారు ఒక ప్రకటనలో తమకు సిండికేట్‌పై విశ్వాసం పోయిందని గుజరాత్ ప్రజల, దేశ ప్రయోజనాల దృష్ట్యా తాము శ్రీ హితేంద్రదేశాయ్‌ని అనుసరించదలచామని తెలియచేశారు.

రాజీనామా చేసిన సిండికేట్ కార్యకర్తలు పంచాయతీల్లోనూ, సహకార సంఘాల్లోను ఉన్నత పదవుల్లో వున్నారు.

షెడ్యూలు కులాల సంక్షేమానికి 10 పథకాలు

బందరు, సెప్టెంబరు 13

కృష్ణాజిల్లాలో 1000 షెడ్యూలు కులాల కుటుంబాలకు ప్రయోజనం కలిగించేందుకు 30 లక్షలు వ్యయమయ్యే 10 పథకాలను జిల్లా షెడ్యూలు కులాల సర్వీస్ సహకార సంఘం ఈ సంవత్సరం అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్ వంకటాం నేడిక్కడ తెలిపారు.

ఆయన ఒక ప్రకటనలో షెడ్యూలు కులాల సంక్షేమానికి కేటాయించిన నిధులలో ఎక్కువభాగాన్ని సహకార వాణిజ్యబాంకుల ద్వారా నరపతి సౌకర్యానికి వినియోగిస్తారని తెలిపారు.

పాడిపశువుల సరఫరా, పందులపెంపకం బుట్టలు అల్లడం, చెప్పులు కుట్టడం, రిక్షాలు, కుట్టుమిషన్లు పంపిణీ లాంటివి యీ పథకాల్లో వున్నాయని తెల్పారు.

కర్నాటక సంగీత విద్వాంసుని మృతి

మద్రాసు, సెప్టెంబరు 13

సుప్రసిద్ధ కర్నాటక సంగీత విద్వాంసుడు ముదికొండిన్ వెంకటరామ అయ్యర్ నేడిక్కడ గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 78 సంవత్సరాలు.

అర్థిక కార్యక్రమం అమలుకు కేరళలో కమిటీలు

తిరువనంతపురం, సెప్టెంబరు 13

ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమం అమలును ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలల్లో కమిటీలను ఏర్పాటుచేస్తూ కేరళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

రాష్ట్రస్థాయి కమిటీలో ముఖ్యమంత్రి అధ్యక్షులుగాను, రెవిన్యూ, హోం, స్థానిక స్వపరిపాలనశాఖ మంత్రులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వుంటారు.

వారిలో శ్రీ ఎ.కె ఆంటోని(కాంగ్రెసు), సయ్యదీ మహమ్మదీ అలీ సాహెబ్ లంగర్ లేక సహెబ్. మహమ్మద్ కోయా, శ్రీ పి. కె. నారాయణ్ నంబియార్ (పి ఎస్ పి), శ్రీ పి. కె వాసుదేవన్ నాయర్ (కమ్యూనిస్టు), శ్రీ కె కె కుమారపిళ్ళై లేక శ్రీ ఎస్. శ్రీకంఠన్‌నాయర్ (ఆర్. ఎస్. పి.), శ్రీ జి గోపినాథపిళ్ళై (పి ఎస్. పి. ఎస్) వున్నారు

అడిషనల్ చీఫ్ సెక్రటరీ కన్వీనర్‌గా వుంటారు. వ్యవసాయ ఉత్పత్తుల కమిషనర్ జల, విద్యుత్‌శాఖ కార్యదర్శి అధికార సభ్యులుగా వున్నారు.

జిల్లాల్లో జిల్లాకలెక్టర్లు కమిటీలకు అధ్యక్షులుగాను, అధికారపార్టీల ప్రతినిధులు. అధికారులు సభ్యులుగా వున్నారు.

ఇనుప ఖనిజం ఎగుమతి దేశాల సంస్థ ఏర్పాటు

ఒప్పందం పూర్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

ఇనుప ఖనిజం ఎగుమతి దేశాల సంస్థ ఏర్పాటు ఒప్పందంపై పేరూ నేడు సంతకం పెట్టింది

ఒప్పందంపై ఏడు దేశాలు సంతకాలు పెట్టిన 30 రోజుల అనంతరం ఆ ఒప్పందం అమలు జరగనున్నదృష్ట్యా, ఆ ఒప్పందం పేరూ సంతకం పెట్టినందున, ఏడు దేశాలు సంఖ్య పూర్తయింది.

తమ ప్రభుత్వం తరపున పేరూ రాయబారి డాక్టర్ ఆల్బర్టోమెక్లాన్ఫర్డ్ సంతకం చేశారు.

ఆస్ట్రేలియా, అస్ట్రేలియా, చిలి, భారత దేశం, మారిటానియా, పెరూజాలు ఒప్పందంపై యిదివరకే సంతకాలు చేశాయి.

చక్కెర ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

1974-75 సంవత్సరం మొదటి ఏడు మాసాలలో దేశ

సంతాన్ హాస్పిటల్

డా॥ కె. ఎస్. సైని
M A. Ms (పంజాబ్)

స్త్రీ పురుషుల సంతాన ప్రాప్తి విషయాల్లో స్పెషలిస్టు.

మా సలహాద్వారా దేశం అంతటా సంతానంలేని వేలజంటలు లాభపడిరి స్త్రీలకు చికిత్సలో వారికి లేడీ డాక్టరు చంపా సైని, M A, MS (పంజాబ్) మరియు నర్సులు సాయపడుతున్నారు. మీ పట్టణంలో మమ్ములను సంప్రదించియీ అవకాశం ఉపయోగించుకోండి

కార్యక్రమం

హైదరాబాద్

కాయి శ్రీనివాస నిలయము హబ్‌సిగుడి సికింద్రాబాద్, ఉప్పల్ రోడ్, సర్వే ఆఫ్ ఇండియా స్కూలవలో లేదా ఎన్ జి ఆర్ ఐ కాలనీ బస్‌రూట్లు 18 సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ 92 కోటినుండి ఆర్ ఆర్. లాబ్స్
21—9—75 నుండి 26—9—75
3—11—75 నుండి 13—11—75

రాజమండ్రి

పంజాబ్ హోటల్ ఇంటి నెం. 12-3 గాంధీపురం, నెం. 1, పోస్టాఫీసువద్ద.
8—10—75 నుండి 13—10—75
25—11—75 నుండి 30—11—75

విజయవాడ

శ్రీ రాజాజేశ్వరి నిలయం, పోస్టాఫీస్ రోడ్, రామచంద్రనగర్ మేరిస్లా స్త్రీల కళాశాలకు ఎదురుగా-పటమట,విజయవాడ-8
30—9—75 నుండి 5—10—75
17—11—75 నుండి 21—11—75

హెడ్ ఆఫీసు ఢిల్లీ

20B, ఎహ్రాద్ మార్కెట్, కరోల్‌బాగ్, న్యూఢిల్లీ - 5, ఫోను 565152
12—9—75 నుండి 18—9—75
27—10—75 నుండి 5—11—75

విశాఖపట్టణం

వెంకట పద్మాలయం, అలిడినగర్, అక్కయ్యపాలెం బ్రిడ్జికద్ద విశాఖపట్నం-4.
17—10—75 నుండి 24—10—75
4—12—75 నుండి 11—12—75

పనివేళలు. ఉ॥ 10 నుండి సా॥ 4
అన్ని కేంద్రాలుపాలాకాలంవిజిట్ చేయబడును

PRAVININDIA

దక్షిణాఫ్రికా అంతటా ఆఫ్రికన్‌ల అరెస్టులు

జొహెన్‌బర్గ్ సెప్టెంబరు 12

దక్షిణాఫ్రికాలో ఆత్యహంకార విధానాలను వ్యతిరేకించే అనేకమంది మేధావులు నీగ్రోలు అతివాదులు, రాజకీయ నాయకులు అరెస్టు చేస్తున్నారు

దక్షిణాఫ్రికాలోకల్లా అతి భయానకమైన టి రరిజం చట్టం మేరకు ప్రఖ్యాతకవి బెథెన్ బ్రెటెన్‌బాక్, అనేకమంది ఆఫ్రికన్‌లు, శ్వేతవిద్యార్థి నాయకులు, యూనివర్సిటీ లెక్చరర్లను 14 నెలల అరెస్టు చేశారు మరొక తొమ్మిది మంది వల్లవారిపై విచారణ సాగుతోంది

ఆఫ్రికాదేశాలతో అవగాహనపేరిట దక్షిణాఫ్రికా ఇటీవల చేస్తున్న స్నేహ సహకార పదతాలమంతా మోసమని ఈ అరెస్టులతో స్పష్టమయిందని ఎరిటీలకుతలుచున్నారు ఈ టెర్రరిజంచట్టాన్ని అనేక పత్రికలు, విద్యార్థులు, యూనివర్సిటీ ప్రముఖులేగాక చర్చి మతగురువులు కూడా తీవ్రంగా విమర్శించారు చివరికి ప్రభుత్వ ఆసుకూల పత్రికలు కూడా యీ చట్టంపట్ల యిబ్బందిని ప్రదర్శించాయి

ఈ చట్టం మేరకు ఎవరినైనా ఎన్నుడైనా, అకారణంగా అరెస్టుచేసి నిరవధికంగా ఒంటరి కారాగారవాసం విధించవచ్చు నిర్బంధితులకు కుటుంబ సభ్యులను గానీ, న్యాయవాదినిగాని కలుసుకునే హక్కును నిరాకరించవచ్చు వారిపై ఎన్నటికీ విచారణకూడా జరిపకుండా ఉండవచ్చు

గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాలు

అమలుకు మంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 11

గిరిజనుల స్వాతంత్ర్యపు అభివృద్ధికి షెడూల్డు, షెడ్యూలేతర ప్రాంతాలలో భూముల పంపిణీ భూముల బదిలీ నిషేధ సట్టం, తదితర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు నిర్దిష్ట కాల పరిమితితో కూడిన కార్యక్రమాలు అవసరమని గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ కొట్టం శ్రీరామమూర్తి నేడిక్కడ చెప్పారు

అయన యిక్కడ జరిగినగిరిజన సంక్షేమ శాఖ అధికారుల సమావేశంలో ప్రసంగించారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధికి, బంజరు భూముల పంపిణీ కార్యక్రమాన్ని త్వరితంగా పూర్తి చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేశారు,

కట్టుబాటైన విధానం ఏ రూపంలో వున్నా దాన్ని నిర్మూలించేందుకు కృతనిశ్చయంతో కృషి చెయ్యవలసిందిగా అధికారులకు అయన విజ్ఞప్తి చేశారు,

అర్థిక కార్యక్రమం అమలుకై ప్రజా కమిటీల అవశ్యకత

40 మంది మేధావులు, రచయితల సూచన

బొంబాయి, సెప్టెంబరు 12

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన 20 అంశాల కార్యక్రమం అమలుపై నిఘాపేసి వుండడానికి అన్ని స్థాయిల్లో ప్రజా కమిటీలను ఏర్పాటుచేయాలని బొంబాయిలో యిటీవల ఎమర్జెన్సీ సమయపై 40 మంది మేధావులు, రచయితలు ఒక ప్రకటనలో సూచించారు.

ఆ ప్రకటనను ఈరోజు పత్రికలవారికి విడుదల చేశారు దీనిమీద సంతకంచేసిన వారిలో కె ఎ అబ్బాస్, నారాయణ సుర్వే, సతిష్ కల్సేకర్ ప్రభృతులున్నారు

"ఏ అర్థిక కార్యక్రమం అయ్యి ఎంత మంచిదైనా ఎన్ని సదుద్దేశాలున్నప్పటికీ, దానిని విచ్ఛిన్నం చేయడానికి పెచ్చు అభివృద్ధివిరోధక శక్తులకు అవకాశంయిస్తే అది విజయవంతంకాదు" అని వారు స్పష్టం చేశారు

ప్రతివాడ్డులో నూ, వీధిలోనూ, ఆ ప్రాంతంలో నివసించే జనితో, బలహీనవర్గాలకు ప్రాధాన్యతయిస్తూ ప్రజా కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు

అర్థిక కార్యక్రమం సాధారణ అమలుకు సంబంధించి యీ కమిటీలకు పర్యవేక్షక అధికారాలు యివ్వాలని తెలిపారు.

ఎవరో వాళ్లుల, వీధి కమిటీల ప్రాతినిధ్యంతో సాంఘిక, అర్థిక న్యాయాన్నిసమకూర్చే కేంద్ర కమిటీ ఒక దానిని ఏర్పాటు చేయాలనీ యీ కమిటీకి అర్థిక కార్యక్రమాన్ని అమలు పరిచేందుకు చట్టబద్ధ అధికారాలు యివ్వాలని సూచించారు

ఈ కేంద్ర కమిటీలకు సహాయంగా వుండడానికి ఫ్యాక్టరీలలో కార్మికుల కమిటీలను, గ్రామీణ ప్రాంతంలో ప్రజా కమిటీలను కాలేజీ స్థాయిలలో విద్యార్థి కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఎక్కడో విశ్వాసం కలిగించడానికి సత్వరమే పని కనీసం 10 శాతం తగ్గించాలని వారు తెలిపారు.

ఈజిప్టుపై పాలస్తీనా విముక్తి సంస్థ విమర్శ

బీరుట్, ఏప్రిల్ 10

కీలకమైన తమ కమ్యూనికేషన్లను ఈజిప్టు విచ్ఛిన్నం చేస్తోందని పాలస్తీనా విముక్తిసంస్థ విమర్శించింది

కైరోలోని వాయిస్ ఆఫ్ పాలస్తీనా రేడియోను మూసివేయడంలో ఈజిప్టులక్ష్యం ఇదేనని ఆ సంస్థ ప్రతినిధి నిన్న చెప్పారు. ఇజ్రాయిలీకి వ్యతిరేకంగా నాగె ప్రచారాన్ని నిలివేసేందుకుకొరకు ఒప్పందం ఉందని చెప్పడానికి ఈ చర్య ఒక సాక్ష్యం అని ఆ ప్రకటనలో స్పష్టంచేశారు.

83 వేల ఎకరాల పంపిణీ

అగర్తాలా, సెప్టెంబరు 13

త్రిపురలో గత ఆగస్టు 31 నాటికి 29319 మంది భూమిలేని పేదలకు 83 వేల ఎకరాలు పంపిణీ చేశారు.

అందులో 8550 మంది షెడ్యూల్ కులాలకు చెందినవారు.

కేరళ పి. ఎస్. పి. చే కమిటీ ఏర్పాటు

పార్టీ భవితవ్యంపై చర్చకు

తిరువనంతపురం, సెప్టెంబరు 13

పార్టీ భవిష్యత్తును గురించి చర్చించేందుకు తనకోపాటు అయిదుగురు సభ్యులతో ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు కేరళ మంత్రివర్గంలోని పి. యస్ పి మంత్రి శ్రీ యస్ కె బాలక్రిష్ణన్ నేడిక్కడ తెలియ చేశారు

ఏదైన అఖిలభారత పార్టీతో పొత్తు పెటుకోవాలా లేక, రాష్ట్ర పార్టీగానే వుండిపోవాలా అన్న విషయాన్నికమిటీ చర్చిస్తుందని అన్నారు

కాంగ్రెస్‌లో చేరే విషయాన్ని గురించి పార్టీ ఆలోచిస్తున్నట్లు వచ్చిన వార్తలపై విలేకరులు ప్రశ్నించగా అయన సమాధానం చెపుతూ, ఆ విధంగా కోరెవారు కూడా పార్టీలో కొంతమంది వున్నారని అన్నారు.

కమిటీ అన్ని విషయాలను చర్చించి నివేదిక అందించగలదని తరువాత రాష్ట్రపార్టీ తుదినిర్ణయం చేయగలదన్నారు.

వ్యవసాయ కార్మికులకు ఇళ్ళస్థలాలు దఖలుపరిచే చట్టం

హాజీపూర్, సెప్టెంబరు 13

ప్రస్తుతం వ్యవసాయ కార్మికులు నివాసముంటున్న స్థలాలను వారి సొంతమాస్తులుగా చేస్తూ ఒక చట్టాన్ని చేయాలని కర్ణాటక ప్రభుత్వం యోచన చేస్తున్నది

అక్టోబరు 26, 27 తేదీలో యిక్కడ జరుగనున్న పాస్టు వ్యతిరేక మహాసభ సన్నాహక సంఘం ఆధ్వర్యాన ఏర్పాటైన బహిరంగసభలో ప్రసంగిస్తూ భూసంస్కరణల స్టేట్‌మంత్రి శ్రీ సుబ్బయ్యశెట్టి పై విషయాన్ని వెల్లడించారు.

అయితే ఆ చట్టం వివరాలను అయన తెలియచేశారు.

లెబనాన్‌పై ఇజ్రాయిల్ బాంబుదాడి

ఇద్దరి మృతి

బీరట్ సెప్టెంబరు 11

దక్షిణ లెబనాన్‌లో బార్గోరీ పాలస్తీనా శరణార్థుల శిబిరంపై ఇజ్రాయిల్ విమానాలు నేడు దాడి చేయడంతో యిద్దరు మరణించారు ఐదుగురు గాయపడ్డారని రక్షణశాఖ ప్రకటించింది

ఆరు ఇజ్రాయిల్ ఫాంటమ్ బాంబర్లు ఈ ఆనాథల శిబిరంపై 20 నిమిషాలపాటు నిర్విరామంగా బాంబులు కురిపించాయి గత రెండు వారాలలో అక్కడ దాడి జరగడం మూడవసారి.

ఉపయం లెబనాన్, ఇజ్రాయిల్ పైనికులమధ్య సరిహద్దులవెంట ఘర్షణలు జరిగాయి

వినిమయ సహకార సంఘాలకు నేరుగా చక్కెర సరఫరా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

క్వింటాల్ రు. 320 చొప్పున (ఎక్సైజ్ సుంకం మినహా) వినిమయ సహకార సంఘాలకు నేరుగా పంపేందుకు చక్కెర ఫ్యాక్టరీలు జాతీయ సహకార సమాఖ్య శాఖలు అంగీకరించాయి.

కేంద్ర పారసరఫరాశాఖ చొరవ ఫలితంగా ఈఏర్పాటు జరిగింది కొత్తఒప్పందం సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో అమలులోకి వస్తుంది దేశంలో 97సహకార చక్కెర ఫ్యాక్టరీలు ఉత్పత్తిలో ఉన్నాయి

ఇలాంటి ఒప్పందం జరగడం ఇదే ప్రథమం. దీనివల్ల రానున్న ఎండగ నెలల్లో లెవీలేని చక్కెరధర విపరీతంగా పెరగకుండా అరికట్ట బడుతుందని భావిస్తున్నారు.

ఇద్దరు కర్ణాటక కాంగ్రెస్‌కార్యదర్శుల తొలగింపు

బెంగుళూరు, సెప్టెంబర్ 13

కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ 5 గురు ప్రధానకార్యదర్శుల్లో ఇద్దరినిప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నేడు తొలగించారు

శ్రీ రాఘవేంద్రచార్ అగిర్దార్ (శాసన మండలి సభ్యులు) శ్రీ కె బి శివయ్య (శాసనసభ్యులు) ప్రధాన కార్యదర్శుల ఎదుట సంతకం చేశారు.

వచ్చే పార్లమెంటు సమావేశంలో బిల్లు

న్యూస్‌పేపర్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్థాపనపై

కలకత్తా, సెప్టెంబరు 12

చిన్న, మధ్యరకం వార్తా పత్రికల అభివృద్ధికి న్యూస్ పేపర్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్థాపన ప్రతిపాదన యింకా ప్రభుత్వ పరిశీలనలో వుందని కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడిక్కడ చెప్పాడు.

వచ్చే పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టబడుతుందని అఖిలభారత చిన్న వార్తాపత్రికలసంఘ ప్రతినిధివర్గానికి అయన తెలిపాడు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ విషంబర్ నేవార్ నాయకత్వం వహించారు

చిన్న మధ్యరకం వార్తా పత్రికలకు అడ్వర్టయిజ్‌మెంటు యిచ్చే విషయంలో ప్రాధాన్యత యివ్వవలసిందిగా కోరుతూ ప్రభుత్వంగ పరిశ్రమలకు సర్క్యులర్లు జారీ చేశామని అయన తెలిపాడు. ప్రైవేటు రంగంకూడా తమ అడ్వర్టయిజ్‌మెంట్లను చిన్న పత్రికలకు యివ్వవలసిందిగా సమాచార మంత్రిత్వశాఖ కోరుతుందని చెప్పాడు.

ఢిల్లీలో భారత వాణిజ్య కేంద్రం స్థాపనకై సూచన

వాణిజ్యమంత్రి శ్రీ డి పి. చటోపాధ్యాయ ప్రశంస

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

ఢిల్లీలో భారతీయ వాణిజ్య కేంద్రాన్ని నెలకొల్పాలనే అభిప్రాయాన్ని వాణిజ్య మంత్రి శ్రీ డి. పి చటోపాధ్యాయ ప్రశంసించారు.

భారత ఎగుమతిదారుల సంస్థల సమాఖ్య వార్షిక సమావేశానికి అయన ప్రారంభోత్సవం చేశారు

ప్రపంచ వాణిజ్య కేంద్రాల అసోసియేషన్లతో, భారత దేశానికి, వాణిజ్యాభివృద్ధి సంస్థ ద్వారా యిప్పుడు సన్నిహిత సంబంధం ఏర్పడిందనీ, ప్రపంచ వాణిజ్య కేంద్రాల అసోసియేషన్ సమాచారాన్ని క్రమబద్ధం చేసే పద్ధతినే భారత్‌కూడా చేపట్టిందనీ చెప్పారు ఆ పొత్యాలను భారత ఎగుమతిదారుల సంస్థల సమాఖ్య సభ్యులు తక్కువగా వినియోగించు కోవాలనీ, భారత దేశం కొద్దిసంవత్సరాలలోనే వివిధ రంగాలలో తనకు గల ఎగుమతి అవకాశాలను సమగ్రంగా ప్రదర్శించడంలో మాత్రమేకాక పటిష్టవంతమైన కాకా ఎగుమతి సమాచారం వ్యవస్థను, న్యూయార్క్, టోక్యో ప్రపంచ వాణిజ్య కేంద్రాల మాదిరిగా అభివృద్ధి పరచుకొనగలదనే ఆశాభావం వ్యక్తం చేశారు.

భారత్‌కు రు. 31 కోట్లు జపాన్ రుణం

ఉభయ దేశాల ప్రతినిధులమధ్య లేఖల మార్పిడి

న్యూఢిల్లీ సెప్టెంబరు 12

1975-76 సంవత్సరంలో భారతదేశానికి ప్రాజెక్టు రుణం రు. 31 41 కోట్లు యివ్వడానికి జపాన్ అంగీకరించిన దృష్ట్యా జపాన్, భారత ప్రభుత్వాలు నేడు పరస్పరం లేఖలు మార్పిడి చేసుకున్నాయి

టోక్యోలోని జపాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యాలయంలో జపాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆర్థిక సహకార విభాగం డైరెక్టరు జనరల్ కె. కిచీ టోక్యోలోని భారత దౌత్య కార్యాలయాధికారి, రాయబార కార్యాలయ మంత్రి పి. తోహారీలమధ్య పరస్పర లేఖల మార్పిడి జరిగింది

భటిండా, పానిపట్‌లలోని ఎరువుల ఫ్యాక్టరీల విదేశీమారకం అవసరాలదృష్ట్యా, జపాన్ ఎగుమతి-దిగుమతి బ్యాంకుద్వారా పై మొత్తం భారత ప్రభుత్వానికి అందచేయబడుతుంది



మీరు ఎదురుచూస్తున్న బూజు నాశకమందు!

డైథేన్ ఎమ్-45 'సతత' చర్యగలిగి దీర్ఘకాల ముండగల రక్షణనిస్తుంది.

జీవసంబంధమై, పాదరస రహితమై 'సతతము' నిల్వ ఉండే చర్య గల్గినది.
విస్తృత-చర్య గల్గినది
100కి పైగా బూజు సంబంధమైన తెగుళ్ళను ఆదుపులో పెడుతుంది
దిగుబడిని అధికం చేసేందుకు తోడ్పడుతుంది మరియు పండు యొక్క రంగును పెంచుతుంది.
విత్తనాలపై వేయవచ్చును.
ఎకరానికి అయ్యే ఖర్చు తగ్గిస్తుంది.

వివరాలకు ఈక్రింది అడ్రసుకు వ్రాయండి
రాలీస్ ఇండియా లిమిటెడ్
ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్,
320, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు 600 001



DIFOLATAN® is the Registered Trade Mark of Chevron Chemical Company San Francisco, California, U.S A, for a sulphenimide fungicide.

OBM 3132 A TEL

Works of Marx, Engels & Lenin

			Rs P.
1.	Marx	Wages, price and profit	0-15
2.	Marx	Critique of the Gotha programme	0-25
3.	Marx	A contribution to the critique political economy	2-00
4.	Marx	Wage labour and capital	0-20
5	Engels	The bakuninists at work	0-15
6.	Engels	The part played by labour in the transition from ape to man	0-10
7.	Engels	The origin of the family, private property and the State	1-30
8	Engels	The condition of the working-class in England	3-00
9.	Marx, Engels	On the paris commune	3-25
10.	Marx, Engels	Manifesto of the Communist Party	0-25
11.	Marx, Engels	Selected works volume I, II, & III (each)	4-00
12.	Marx, Engels, Lenin	On scientific communism	3-50
13.	Marx, Engels, Lenin	On Historical Materialism	7-90
14.	Lenin	One step forward, two steps back	0-60
15.	Lenin	Letter to American workers	0-25
16.	Lenin	Karl Marx and his teachings	0-30
17.	Lenin	Letters from afar	0-20
18.	Lenin	On youth	1-80
19.	Lenin	On the organizational principles of a proletarian party	1-25
20	Lenin	Letters to Communist abroad	0-30
21.	Lenin	Collected Works in 45 volumes (each)	1-70
22.	Lenin, Marx, Engels	The ommunist view on morality	0-25
23.	Lenin, Marx, Engels	On scientific ocialism	0-50
24.	Lenin	Selected Works in one volume	4-25
25	Karl Marx	A Biography	9-50
26.	Engels	A Biography	8-00
27.	Lenin V. I.	A Biography	1-60

EXPECTED SHORTLY

Marx, Engels Collected Works in 50 Volumes (Volumes 1 to 3 Rs. 35/- Each)

(POSTAGE EXTRA)

Available with all Leading Book-Sellers.
For further particulars please write to:
Visalaandhra Publishing House
Eluru Road — VIJAYAWADA-2
Visalaandhra Book House
Sultan Bazaar — HYDERABAD

రేడియో

మంగళవారం సెప్టెం॥ 16

శక 1897 భాద్రపద 25

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హె.)

6.00 వందే మాతరం 6.10 భక్తి రంజని - అన్నమాచార్య, రామదాసుల కృతులు; 7.10 సంగీత శిక్షణ; 7.30 చిత్రసీమ- భక్త పోతన, భక్త అంబరీష, అత్తగారు కొత్తకోడలు; 11.45 ఉన్నత పాఠశాలకు; 12.05 వీణ, క్లారినెట్; 12.10 హిందీ పాఠం; 1.10 చిత్రసీమ - అనన్య బ్రహ్మచారి, చల్లని తల్లి, సోము; 4.10 హైస్కూళ్ళకు; 5.30 మదురై మీనాక్షి చంద్రశేఖర్ - గాత్రం; 7.45 చిత్రసీమ; 8.00 "పావన గంగా" నాటిక; 8.30 మీరు కోరిన పాటలు; 9.30 జాతీయ కార్యక్రమము; 9.45 సినిమా ట్యూన్లు; 10.00 మదురై మీనాక్షి చంద్రన్ - గాత్రం; 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కి. హె.)

6.00 వందేమాతరం, శుభోదయం ప్రసార విశేషాలు; 6.05 భక్తిరంజని- దేవభక్తి గేయం, రంగరాజ ప్రబోధము, రామచంద్ర స్తోత్రం, హనుమాన్ చాలీసా; 7.15 సంగీత శిక్షణ- (సీనియర్లకు); 7.30 ఫిల్మ్ సంగీతం - (భక్తిగేయాలు)అమాయకురాలు, అందాల రాముడు, అంతా మన మంచికే; 8.20 అంబడిపూడి శ్రీరామమూర్తి వయొలిన్; 11.45 ఉన్నత పాఠశాలలకు; 1.20 లలిత సంగీతము; 2.10 హైస్కూళ్ళకు; 5.30 హైద్రాబాద్ వలె; 6.30 యువవాణి; 7.45 చిత్రతరంగిణి; 7.55 చెణుకులు; 8.00 నాటిక; 8.30 "పొన్నా - పొగడ"; 9.30 జాతీయ కార్యక్రమము; 9.45 లలిత సంగీతం; 10.00 "ద్రౌపదీ స్వయంవరం" కె వి. శేషుకుమారచే. కథా కాలక్షేపం; 11.00 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

322.6 మీ. (930 కి. హె.)

ప్రసారము - I

6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.05 భక్తిరంజని భీష్మ స్తవం, లలిత సంగీతం- భక్తిగేయం 6.30 పుష్పాంజలి భక్తి గేయాలు - పూజ పాండురంగ మాహాత్మ్యం, నవగ్రహ పూజామహిమ 7.30 మునిరి సుబ్రహ్మణ్య అయ్యర్ - గాత్రం, ఎల్. ఎస్. సుబ్బులక్ష్మి-గాత్రం;

ప్రసారము - II

12.05 మధుమంజరి - వైకుంఠ పాళి, నాకూ స్వతంత్రం వచ్చింది, పిచ్చోడి పెళ్ళి అందరూ దొంకలే, బొమ్మలి యుద్ధం చందన, ధనమా - దైవమా; 1.20 మధురిమ - శ్రీకృష్ణ సత్య, రామయ తండ్రి, పట్టుకుంటే పదివేలు;

(I, II ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము - III

7.45 స్వరమాలిక - బాన్యా - బిడ్డలు, అస్తులు - అంతస్తులు, కదలడు - వదలడు, లక్షాధికారి;

10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

333.6 మీ. (90 కి. హె.)

ప్రసారము -

6.00 వందే మాతరం; 7.30 చిత్రాంజలి - బ్రతుకే ఒకపండుగ, బాల భారతం

ప్రసారము - II

12.05 బి. ఎస్. న్యాయన్-వయొలిన్; 1.10 చిత్రజగత్తు - తోట రాముడు, బలి పీఠం, అన్నదమ్ముల కథ;

ప్రసారం III

6.30 కర్ణాటక సంగీతము - బి. ఎస్ నారాయణన్ - వయొలిన్; 8.30 అభిరుచి గ్రోలు కోరిన పాటలు;

(మిగతా కార్యక్రమాలు హైద్రాబాద్ వలె)

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు,
ఎడిటర్ : కె. రామకోటారావు, ముద్రణ: స్వతంత్ర ఆఫ్సెట్ ప్రింటర్స్, విజయవాడ-520004 R. No. 1138/57.